
## శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు




2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట: వ్యాసమహర్షి జన్మదినం (గురు పౌర్ణమి)ని పురస్కరించుకొని గురు పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 21, జులై 2024 | 16 పేజీలు


# శిశు గృహ సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ సి. నారాయణ

నల్లగొండ అర్బన్, జులై 20, ప్రభాతవార్త : శిశు గృహసేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పేర్కొన్నారు. సిఖి, స్వధార్ గృహాలు ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని ఆయన అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బాల సదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2 లో..

# పారిశుద్ధ్య పనులకూ పైసల్లేవ్



- పంచాయతీల్లో పడకేసిన పాలన
- నిధులు లేక నిలిచిపోయిన పనులు
- అప్పులతో నెట్టుకొస్తున్న కార్యదర్శులు
- జీతాల కోసం గగ్గోలు పెడుతున్న కార్మికులు

2లో

ప్రభాతవార్త, సూర్యాపేట: రోజురోజుకు గ్రామాల్లో సమస్యలు పెరుగుతున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. పరిష్కారానికి నిధుల కొరత తీవ్రంగా ఉంది. వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. అంతర్గత రహదారులన్ని గుంటలమయంగా మారుతున్నాయి. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉంటుంది. ప్రస్తుతము గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు సరిపడలేరు.

# ఆక్రమణకు గురౌతున్న చెరువులు, కుంటలు

2లో...



- పట్టించుకోని అధికారులు
- యథేచ్ఛగా పూడ్చి సాగుకు సిద్ధం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

నేరేడుచర్ల జులై 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంపొందిస్తూ తాగు, సాగునీటి ఇబ్బందులను తొలగించే చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని దాచారం గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో జల వనరులను దర్జాగా ఆక్రమిస్తున్నారు.



## గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్
- గంజాయి వినియోగిస్తున్న 35 మందికి కౌన్సిలింగ్
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్

2లో

మునుగోడు,20జులై,ప్రభాతవార్త: జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ అన్నారు. గంజాయి విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసిన సందర్భంగా శనివారం మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.

# పారిశుద్ధ్య పనులకూ పైసల్లేవ్

మొదటి పేజి తరువాయి...

ఉన్నవారితో పనులు చేయిస్తూ ఉండడంతో భారవం అవుతుంది. ఇద్దరు కార్మికులు చేయాల్సిన పని ఒక్కరు చేస్తున్నారు. దీంతో సమస్యలు సత్వరంగా పరిష్కారం కావడం లేదు. జిల్లాస్థాయిలో కలెక్టర్‌లు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుధ్యం నివారణలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. నిధుల కొరత సమస్యల పరిష్కారానికి అడ్డంకిగా మారింది. ఏమి చేయాలో పంచాయతీ కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు అర్ధం కాని పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీ కాలము జనవరి 31న ముగిసింది. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఆరు మాసాలుగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నిధులు లేక అప్పులు తెచ్చి పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సొంతంగా ఖర్చుపెట్టి పనులు చేస్తున్నారు. కొందరు అధికారులు అప్పులు తెచ్చి పనులు చేస్తున్నారు. నిధుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు తక్కువ వేతనంతో పనిచేస్తున్న నేపథ్యంలో చేతి మించి ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో పనులు చేపట్టాలంటే ఇబ్బందిగా మారింది. పనులు చేయకపోతే ఒకవైపు ప్రజల నుండి మరోవైపు అధికారుల నుండి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మండల స్థాయిలో అధికారులు మాత్రం పంచాయతీ కార్యదర్శులను ఒత్తిడి చేస్తుండడంతో తప్పని పరిస్థితుల్లో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేస్తున్నారు. ఆరు నెలలుగా నిధులు మంజూరు కాలేదు. ఈ విషయం జిల్లా స్థాయిలో ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి. పంచాయతీ కార్యరదర్శులను ఒత్తిడి చేసి పనులు చేయించుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. పంచాయతీ కార్యదర్శులు తమ గోడునె ఎవరికి చెప్పాలో అర్ధం కాకుండా పోయింది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, యాద్రాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. వీరంతా నిత్యం పనుల్లో నిమగ్నం అవుతున్నారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించలేదు. దశాబ్ద కాలం క్రితం అమలు చేసిన నియమ నిబంధనల ప్రకారము కార్మికులను నియమిస్తున్నారు. దీంతో గ్రామాల్లో కార్మికుల కొరత తీవ్రంగా ఉండడంతో పనులు ముందుకు సాగడం లేదు. అన్ని పనుల భారము మల్టీపర్పస్ వర్కర్స్‌పై పడింది. తప్పని పరిస్థితుల్లో కాలం దొలుపుతున్నారు. ఒక్కొక్క కార్మికుడికి పరిస్థితుల్లో కాలం దొలుపుతున్నారు. ఒక్కొక్క కార్మికుడికి నెలకు రూ.8,500 వేతనము చెల్లిస్తున్నారు. నెలవారీగా వేతనాలు రాకపోవడంతో పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. కొందరు మధ్యలోనే మానుకుంటున్నారు. దీంతో కొత్తవారిని నియమించుకొని పనులు పూర్తి గావించాలంటే ఇబ్బందిగా మారింది. వేతనాల కోసం మల్టీపర్పస్ కార్మికులు ఆందోళనలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. గ్రామాల్లో పనులు అధికమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులు కూడా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులు చేయాల్సి వస్తుంది. కొన్ని గ్రామాల్లో రెండు మూడు పాఠశాలలు ఉండడంతో పూర్తిస్తాయిలో న్యాయం జరగడం లేదు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు పారిశుధ్యం కనిపించడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్టీపర్పస్ వర్కర్లను గ్రామాల్లో పెంచి వేతనాలను కూడా పెంచి నెలవారీగా చెల్లిస్తే యుద్ధ ప్రాతిపదికపై పనులు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతము నిధుల కొరత ప్రధాన సమస్య, మరోవైపు వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. నివారణ చర్యలు చేపట్టేందుకు గ్రామపంచాయతీలో నిధుల కొరత తీవ్రంగా ఉంది. పనులు చేయకపోతే ఉన్నత అధికారుల నుంచి పనిష్మెంట్ వస్తుంది. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో కార్యదర్శులు, ఎంపీఓలు అలర్ట్ అయ్యారు. నిధులు మంజూరు కాగానే చెల్లిస్తామని జిల్లా స్థాఇ అధికారులు అంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పనులు సాగేదెలా అని పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు అంటున్నారు. ప్రభుత్వము ప్రస్తుత పరిస్థితులను అర్ధం చేసుకొని వెంటనే నిధుల మంజూరు చేసి గ్రామాల్లో పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

మొదటి పేజి తరువాయి...



అందులో భాగంగా ఆదివారం గురు పౌర్ణమి సందర్భముగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్‌లో గల శ్రీ సాయి మందిరంలో ఈనెల 21న ఆదివారం గురు పౌర్ణమి సందర్‌భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భక్తులు బాబాను దర్శించుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు కర్నాటి రవి కుమార్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున 5 గంటలకు కాగడ హారతి, సాయి బాబాకు ప్రత్యేక అభిషేకంతో పాటు సాయి బాబా పూజ, అష్టోత్తర పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**సాయి పాద దర్శనం...** గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం బాబా దర్శనానికి వచ్చే భక్తులు సాయి బాబా వేదికపై ఎక్కి సాయి బాబాను పాదాభివందనము చేసుకునే ఏర్పాట్లు చేశారు.

**సాయి సత్యవ్రతం...** గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంటలకు మందిర ప్రాంగణంలో సామూహిక సత్య వ్రతము ఏర్పాటు చేయనైనది. సాయి వ్రతం అనంతరం మధ్యాహ్న హారతి, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు.

**షిర్డీ సాయి నాథుని శోభా యాత్ర...** గురు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట పట్టణ పురవీధుల్లో శోభా యాత్ర నిర్వహించనున్నారు. ఆ తదుపరి మందిరంలో సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, రాత్రి 9 గంటలకు తేజ హారతి నిర్వహించి గురు పౌర్ణమి వేడుకలు పరిసమాప్తి చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శనం చేసుకోవాలని మందిర కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్‌లు తెలిపారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి...



గంజాయి విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసిన సందర్భంగా శనివారం మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. మునుగోడు మండల కేంద్రంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకుని వారి వద్దనుండి కెజి గంజాయి,4 సెల్‌ఫోన్‌లు,రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన బొల్లం వెంకటేష్,కొంపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లింగస్వామి,మునుగోడు మండల కేంద్రానికి చెందిన అరుసెల్లి వికాస్‌వర్ధన్,కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన దోటి రామరాజు,గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన పుర గణేష్‌లను శనివారం గంజాయి విక్రయిస్తుండగా మునుగోడు మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడ వద్ద గల పశువుల సంత వద్ద పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా 35 మంది గంజాయి సేవించినట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.నిందితుల వద్దనుండి 25 వేల రూపాయల విలువ చేసే ఒక కెజి గంజాయి ,4 బైకులు,2,సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మత్తు పదార్థాలవైపు వెళ్లకుండా తల్లిదండ్రులు వారి కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కేసును చాకచక్యంగా చేధించిన నల్లగొండ డిఎస్పీ శివరామిరెడ్డి,చండూరు సర్కిల్ సిఐ వెంకటయ్య,మునుగోడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు,సిబ్బంది రమేష్,నరసింహ, వెంకన్న, నాగేశ్వర్‌రావు,ఆంజనేయులు,జానీ మోహన్‌లను జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ అభినందించారు.

# శిశు గృహ సేవలు ప్రశంసనీయం

మొదటి పేజి తరువాయి...

శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బాల సదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఇల్లా కలెక్టర్ బాలసదనం సందర్శించి అక్కడ ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కనగల్లు మండలం, కురంపల్లికి చెందిన నాలుగో తరగతి చదివే పూజితను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించగా చదువుకోం శిశుగృహాలకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలుపగా, తక్షణమే కలెక్టర్ స్పందించి మంచి పాఠశాలలో చేర్పిస్తామని, మంచి విద్యను చెప్పిస్తామని, భోజనం, బట్టలు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. పక్కనే ఉన్న శిశుగృహాను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంత మంది చిన్నారులు శిశు గృహాలు ఉన్నారని? ప్రతి రోజు డాక్టర్ పరీక్షిసుతన్నారా? వారికి పాలు, ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జులై నెలలో ఎంత మంది పిల్లలు వచ్చారని, ఎంత మందిని ఇప్పటికి వరకు దత్తత ఇచ్చారని పూర్తి వివరాలను ఆయన అడిగారు. తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, పెళ్ళికాకముందే పుట్టిన చిన్నారులను బయట వదిలివేయకుండా శిశు గృహాలకు తీసుకువచ్చి అప్పగించే విధంగా శిశుగృహంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, శిశు గృహంపై మంచి నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిశు గృహాకు వచ్చిన పిల్లలను అవసరమైన వారికి దత్తత ఇవ్వడం ద్వారా శిశు గృహంపై నమ్మకం కలుగుతుందని చెప్పారు. పిల్ల విషంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని అన్నారు. బాలసదన్, శిశు గృహనిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రకాశం బజార్‌లో ఉన్న సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జులై నెలలో నమోదైన కేసులు వివరాలను అడగగా, 28 కేసులు ఇప్పటివరకు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భార్య, భర్తల తగాదాలు ఫోక్సో కేసుల వంటివి ఇక్కడికి వస్తున్నాయని తెలుసుకొని సఖి కేంద్రం పనితీరుపై ఆయన స్వయంగా 181 కాల్ సెంటర్‌కు సాధారణ వ్యక్తిలా ఫోన్ చేసి మాట్లాడారు. తనకు సమస్య ఉందని తన సమస్యను నమోదు చేయించేందుకు నల్గొండ జిల్లా సఖి కేంద్రం నంబర్‌కు కాల్ కలపాలని సఖి కేంద్రం హెల్ప్ లైన్ నెంబర్ నిర్వాహకులతో కోరగా వారు జిల్లా కలెక్టర్‌కు నల్గొండ జిల్లా సఖి కేంద్రం ఫోన్ నెంబర్ 8682234088కు ఫోన్ చేసి కనెక్ట్ చేరశారు. ఈ విషయంపై ఆయన స్వయంగా మాట్లాడి నిర్థాఇంచుకున్న అనంతరం సఖి కేంద్రం నల్గొండ నిర్వాహకులతో మాట్లాడుతూ సఖి కేంద్రంలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. అంతేకాక నమోదు చేసిన కొందరితో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న సఖి కేంద్రం ఉందనే భరోసాను కలిగించాలని, ఎలాంటి వారువచ్చిన మునునానమనే నమ్మకం కలిగించాలని తెలిపారు. ఇద్దరు హోంగార్డులు కావాలని సఖి కేంద్రం నిర్వాహకులుజిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వధార్ గృహ కేంద్రాన్ని తనిఖీ చేరశారు. అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని? ఏం చేస్తున్నారని? అడిగారు. అయా వృత్తులలో శిక్షణ ఇచ్చిన తర్వాత దైనా పని చూపిస్తే చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో డిగ్రీ ఇంటర్, ఏఎన్ఎం తదితర కోర్సులు చేస్తూ మధ్యలో వదిలేసిన వారు ఉండగా, వారి చదువులు పూర్తి చేసేందేకు చర్యలు తీసుకోవాలని వారు చదువుకునేందుకు ఫీజులు చెల్లించాలని, ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన 3 మహిళలకు ఏఎన్ఎంలుగా ఎక్కడైనా అవకాశం కల్పిస్తామని అదేవిధంగా పని చేసుకునే వారికి పని కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా వారి కాళ్ళపై వారు నిలబడాలని, అప్పుడే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కొందరు టైలరింగ్ బ్యూటీషియన్ చేస్తున్నామని తెలుపగా పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్‌ను కుట్టే బ్యాధతను అప్పగిస్తామని, అలాంటి పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలు

మొదటి పేజి తరువాయి...

గ్రామాలలో జల వనరులను దర్జాగా ఆక్రమిస్తున్నారు. కొంతమంది స్వార్ధపరులు చెరువులు, కుంటల శిఖాలను పూడ్చి సాగు చేసుకుంటున్నారు. మండలంలోని దాచారం గ్రామంలో కుమ్మరికుంట, నాగులచెరువు, ఎర్రకుంటచెరువు పూర్తిస్థాయిలో ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల రైతులు, మత్స్యశాఖ సొసైటి సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాచారం గ్రామంలోని సర్వేనెం.42లోని కుమ్మరికుంట 7.25 ఎకరాలు ఉండగా దాదాపు కనుమరుగైంది. సర్వేనెం.120లోని నాగులచెరువు 20.22 ఎకరాలు ఉండగా కేవలం 3 ఎకరాలు మాత్రమే ఉంది. 172 సర్వేనెం.లోని ఎర్రకుంట 20.17 ఎకరాలు ఉండగా ప్రస్తుతం 2 ఎకరాలు మాత్రమే మిగిలింది. వర్షాభావ పరి స్థితుల వల్ల ఈ ఏడాది చెరువులో చుక్క నీరు లేకుండా ఎండిపోయింది. ఇదే అదనుగా కొంత మంది రైతులు పెద్ద ఎత్తున ఆక్రమణలకు పాల్పడ్డారు. చెరువు సపంలోని రైతు ఏకంగా చెరువులోనే మట్టి ఎత్తుకొని శిఖం భూమిని చదును చేసుకుంటున్నారు. చెరువు, కుంటలను ఆక్రమించుకుంటున్నారని మత్స్యసొసైటి ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలిసి పిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ కింది స్థాయి సిబ్బందికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

# నేడు గురుపౌర్ణమి వేడుకలు

– ముస్తాబైన సాయిమందిరం

**హాలియా, ప్రభాతవార్త, జూలై 20:** హాలియాలోని షిరిడీ సాయిమందిరంలో ఆదివారం నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలపోలు శేఖర్ తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున కాకడ హారతి, 108 కలశాలతో బాబాకు కలశాభిషేకం, ఉదయం పుష్పార్చన, సంస్థాన్ హారతి, ధునిపూజ, భజన కార్యక్రమం, మధ్యాహ్న హారతి, మధ్యాహ్నం మహాన్నదాన కార్యక్రమం, సాయంత్రం సామూహిక శ్రీ సహస్ర నామ స్తోత్ర పారాయణం, ఆధ్యాత్మిక ఉట్టేపడే విధంగా కళాకారుల విన్యాసాలతో హాలియా పురవీధుల్లో అంగరంగవైభవంగా సాయినాథుని శోభాయాత్ర , పల్లకి సేవ, రాత్రి బ్రాహ్మణ ఆశీర్వచనము, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



సాయిమందిరాన్ని పూలమాలలు, లైటింగ్‌లకు ముస్తాబు చేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, కార్యదర్శి బానోతు సక్రునాయక్, మిట్టపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాగార్జుననగర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

**6తులాల బంగారం, రూ.3.50లక్షల నగదు అపహరణ**





**మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త** గుర్తు తెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జుననగర్‌లో గల డ్యూప్లెక్స్ ఇంటి తాళాలుపగలగొట్టి బంగారం, నగదు అపహరించిన సంఘటన శనివారం వెలుగుచూసింది.బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నాగార్జున నగర్‌లో గల డూప్లెక్స్ ఇంట్లో సింగిరికొండ సత్యనారాయణ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం ఇంటికి తాళం వేసి అమెరికాలో ఉంటున్న కుమారైవద్దకు వెళ్లారు. సదరు డూప్లెక్స్ ఇంటి ముందు నిత్యం శుభ్రం చేసే పనిమనిషి శనివారం డూప్లెక్స్ ఇంటి వద్దకు వెళ్లగా డోర్లు తీసి ఉండడాన్ని గుర్తించి ఇంటి యజమాని మేనల్లుడైన వందనపు నరేందర్‌కు సమాచారం ఇచ్చింది.దీంతో నరేందర్ తన మేనమామ సత్యనారాయణకు డోర్లు తీసి బీరువా తెరిచిన విషయాన్ని తెలిపారు. కాగా క్లూస్ టీమ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు బాధిత సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# ఇంటింటా మొక్కలను పెంచుదాం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఇంటింటికి మొక్కలను నాటి ఊరంతా పచ్చదనం నింపే విధంగా ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక బంగారిగడ్డలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో చేపట్టిన మహోత్సవ కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింట మొక్కలు పెంచుదాం.. ఊరంతా పచ్చదనం నింపుదాం అన్న నినాదంతో ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బండమీది




మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, జూలై 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామశాఖ మాజీ అధ్యక్షులు నాక్కిర్తి గణేష్ తల్లి లక్ష్మమ్మ శనివారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట రైతు బంధు మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్యగౌడ్, సోం శ్రీనివాస్, తాజా మాజీ ఉప సర్పంచు రమేష్ ముదిరాజ్, బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, దబ్బటి బాలపోచయ్య, మాజీ వార్డు సభ్యులు హరిబాబు, భాస్కర్, రమేష్, గణేష్, కుమార్, నర్సింహా తదితరులున్నారు.

# భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*

భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జెడ్పీ సిఇఒ ఎస్.శోభారాణి అన్నారు. శనివారం ఆమె మండలంలో పర్యటించి వర్షాలు కురుస్తున్న తీరును సమీక్షించారు. గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకుని డ్రైనేజీ, శానిటేషన్, వాటర్ పైపుల లీకేజీ తదితరాలు లేకుండా చూసుకోవాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ స్టాక్ అందుబాటులో ఉండే విధంగా, క్లోరినేషన్ చేయించుట, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా దండమల్కాపురంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.ప్రమోద్‌కుమార్, ఎంపిఒ కె.నర్సింహారావు, ఎఇఒ, ఎపిఒ, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ మహిళ మృతి

*చిట్యాల, జూలై 20, ప్రభాతవార్త:*



చిట్యాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో గాయపడి నార్కట్‌పల్లి కామినేని హస్పిటల్‌లో చికిత్స పొందుతూ సంగెట్టి సుగుణమ్మ మృతి చెందింది. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

# రుణ మాఫీ అయిన రైతుల అభిప్రాయ సేకరణ

*చింతపల్లి,20జూలై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో రుణమాఫీఅయిన రైతులనుండి అభిప్రాయాల సేకరణ కార్యక్రమాన్ని మండీ వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడిఏ శ్రీలక్ష్మి హాజరూ మాట్లాడారు.రైతులు రుణమాఫీకి సంబందించిన వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.రుణమాఫీకి సంబందించి ఫిర్యాదులకోసం వ్యవసాయ అధికారిణి 7288894181 ఫోన్ నెంబర్‌ను నం ప్రదించాలన్నారు. ఫిర్యాదులను సోమవారం రోజు ఎంపిడివో ఆఫీస్‌లో జరిగే ప్రజావాణి నందు వ్యవసాయ అధికారిణికి ఫిర్యాదు ఇవ్వాలని కోరారు.


**సర్టిఫికెట్స్ పోయినవి**

శర్విరాల మనీషా తండ్రి శర్విరాల విజయ్‌కుమార్. సూర్యాపేట నుండి తిరుమలగిరికి బస్సులో వస్తుండగా 18/07/2024 గురువారం నాడు ఎక్స్‌రోడ్ సమీపంలో సర్టిఫికెట్, ఇంటర్ మెమో పడిపోయింది. దొరికిన వారు ఎవరైనా ఈ ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరని మనవి. సర్టిఫికెట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

**ఫోన్ నెంబర్ : 9948407059**


# ట్రినిటీ విద్యా సంస్థల్లో ఘనంగా ప్రపంచ జుబిలీ వేడుకలు

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ చందమామ(జూబిల్లీ) మూన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చందమామపై పరిశోధనల్లో భాగంగా మొట్ట మొదటి సారిగా ఆర్మ్‌స్ట్రాంగ్, హెడ్విన్ బస్ ఆల్డిన్ జూలై 20, 1969ను పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల తెలిపారు. నీలి రంగు గాలి బుడగలు, నీలి రంగులో పాఠశాల అవరణను అలంకరించి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, సమన్వయకర్తలు లోవకుమారి, భార్గవి, సుమలత, కరుణ, మౌనిక, వనజ తదితరులున్నారు.



# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరి మృతి

*కట్టంగూర్, జూలై 20,ప్రభాతవార్త*



హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను అందించిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో కట్టంగూర్ మండల కేంద్రం సమీపంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు లారీ వెళ్తుండగా అదేవైపు నుంచి వెనుకాల నుంచి వస్తున్న డిసిఎం వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి లారీకి వెనుకనుంచి ఢీకొట్టాడు. దీంతో డిసిఎం వాహనంలోవున్న పంజాబ్‌కు చెందిన విక్రాంత డ్రైవర్ కుల్విందర్‌సింగ్(25) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను వివరించారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**FOR SALE**

★ In Bhongir 280 Sq Yards Independent House For Sale On Land Value Near Old Bus Stand Ready To Move, Ramesh- 9347392205.

(Ro.No.16146)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కోదాడ వార్త



# బీజేపీ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువు

**కోదాడ ప్రభాతవార్త:**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు. పట్టణంలో శనివారం జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా 7వ మహాసభలకు హాజరై ఆమె మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం జరిగిందన్నారు. మహిళా మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డారని లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, ఆ చట్టం అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్కిస్ భానుపై సాముహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోంగా బీజేపీ పార్టీ సన్మానించిందని విమర్శించారు. దేశంలో ఈ ఘటనలతో బీజేపీ ప్రభుత్వ వైఖరి మహిళల పట్ల స్పష్టపరిచిందని ఆమె అన్నారు. మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సీఏఏ, ఎన్ఆర్సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని విమర్శించారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్న జాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బీజేపీ పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.



తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు. పిత్ర స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అసవరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలే బోయిన ఐలమ్మ, పి.లక్ష్మి, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, ఖాత లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి.సంతోష తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి



**కోదాడ ప్రభాతవార్త:**

కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించి శనివారం కోదాడలో కోర్టులను సందర్శించేందుకు మొదటిసారిగా వచ్చిన సందరర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యలు వారికి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు నూతనంగా నిర్మించే కోర్టు స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు నూతన భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియయేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, పట్టణ సీఐ రాము, ఎస్ఐ మల్లేష్, న్యాయవాదులు వెజేలన్న రంగారావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, అబ్దుల్ రహీం, బండి వీరభద్రం, కోడూరు వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, శరత్ కుమార్, మురళి, బండారు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మునగాల ప్రభాతవార్త:**

మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఆంజనేయులు, డీఈఓ దీన్ దయాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాడువాయి, గురుప్పవాగు, బారఖత్ గూడెం, ముకుందాపురం చెరువులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో నిరంతంగా కురుస్తున్న వర్షాలకు చెరవులు, వాగులు, కుంటలు నిండే అవకాశం ఉన్నందున అందరు జాగ్రత్తగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహంలో ఎవరు కూడా నివాసం ఉండరాదు, అలాంటి పరిస్థితులు ఎవరైనా ఉన్నట్లయితే అదికారులు సమాచారం ఇచ్చినట్లయితే వారిని సురక్షితమైన గ్రామపంచాయతీ భవనాలు కమ్యూనిటీ హాల్ లేదా పాఠశాలలో వసైతి కల్పించనున్నట్లు చెప్పారు. ఎన్ఎస్పీ కెనాల్ చెరువులు కుంటలలో ఈతకు గాని స్నానానికి లేదా చేపలు పట్టడానికి ఎవరు వెళ్లవద్దన్నారు. వరద నీరు



ప్రవహిస్తున్న రోడ్డు కల్వర్టులు ఈ ప్రయాణాలు చేయవద్దన్నారు. తడిసిన కరెంటు స్తంభాలు తాక వద్దన్నారు. సీజన్ వ్యాధుల దృష్ట్యా వ్యక్తిగత పారిశుధ్యం పాటించాలి, మంచినీరు వేడి చేసి చల్లార్చుకొని తాగాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి వర్తింప చేయాలి

**మునగాల ప్రభాతవార్త:**

ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న గృహ జ్యోతి పథకం గ్యాస్ సబ్సిడీ వర్తింపజేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గణపవరంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో చందా చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్తు గ్రామాలలో కొంతమందికి వర్తించకపోవడంతో ఎంపీడీవో ఆఫీసులో మరల ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాపాలన దరఖాస్తులు చేసుకొని ఏడు నెలలు కావస్తున్న నేటికీ ఉచిత కరెంటు వర్తించడం లేదని విద్యుత్తు అధికారులు వినియోగదారుల దగ్గర నుండి బిల్లులు వసూలు చేస్తున్నారని అన్నారు. గ్యాస్ ద్వారా వచచ్చే సబ్సిడీని సక్రమంగా వర్తించటం లేదని, వెంటనే సంబంధిత అధికారలు స్పందిస్తూ ప్రజాపాలన దరఖాస్తు చచేసుకున్న అర్హులకు గ్రామాలలో మరోసారి క్యాంపులు నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చందా వెంకటేశ్వర్లు, మాచిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేల్పుల అంజయ్య, గొల్లపూడి కనకయ్య, పగిళ్ల సైదులు, మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటితో చెరువులు నింపాలి : సైదులు

**మునగాల ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం నీటిని విడుదల చేసినందున కాల్వ పరిధిలోని గ్రామాల్లో గల చెరువులను సాగర్ నీటితో నింపాలని సీపీఎం శాఖ కార్యదర్శి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు ప్రభుత్వాన్ని కోరారు. గత వేసవికాలం నుంచి వర్షాలు లేకపోవడంతో చెరువుల్లో, కుంటల్లో నీళ్ల లేక భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఫలితంగా చాలా గ్రామాల్లో తాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మూడు నెలల క్రితం నీరు విడుదల చేసినప్పటికీ అవి నేరుగా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కే పంపించడంతో కాలువ పరిధిలో ఉన్న గ్రామాలలో చెరువులు నింపలేని పరిస్థితి నెలకొంది. పోలీసులు, అధికారులు పహారాలతో వారం రోజులపాటు నీళ్ల విడుదల చేసినప్పటికీ కాలువను ఆనుకోని ఉన్న గ్రామాలకు సైతం నీరు విడుదల చేసే పరిస్థితి లేకపోయింది. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు కావస్తున్న చెరవులు నిండే వాన రాకపోవడంతో త్రాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రస్తుతం ఎడమ కాలువకు 5500 క్యూసెక్కుల నీరు విడుదల చేసినందున తక్షణమే చెరువులను, నింపి గ్రామాలలో మంచినీటి సమస్యను తీర్చాలని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:**



వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం పల్లె దవాఖానా వైద్యాధికారి హరినాథ్ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించా లన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసు కోవా లన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, వైద్య సిబ్బంది కృష్ణమూర్తి, లక్ష్మీ, సైదమ్మ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రారంభం

**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:**



పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రమైన నడిగూడెం లో శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ నాయకులు ప్రారంభించారు. మండల శాఖ అధ్యక్షుడు కే.గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోత్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభం అయింది. పదోన్నతులు పొంది మండలానికి వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జిల్లా పీఆర్‌టీయూ గౌరవ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అద్యక్షుడు సామినేని శ్రీనివాసరావు, కే.మసూదన్‌రెడ్డి మాట్లాడుతూ .. సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో పీఆర్‌టీయూ అగ్ర భాగాన నిలిచిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతున్న సంఘం పీఆరీటీయూ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడు తీగల నరేష్, ప్రధానోపాధ్యాయుడు పద్మావతి, శ్రీనివాస్, ఉపేందర్, శారద, సత్యనారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:**

మండలంంలోని తెల్లబెల్లి గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సురేష్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో ప్రజలు జ్వరాల బారిన పడడంతో గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

కట్టంగూర్, జూలై 20,(ప్రభాతవార్త)



పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని దుగినవెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి వెంకటరమణ, పాఠశాల ఎంపి చైర్మన్ ఊట్కూరి సైదమ్మలు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన పాఠశాలలోని ఉపాధ్యాయుల,తల్లిద ండ్రుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల భాగస్వామ్యం తోనే పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థుల విద్యాభివృద్ధి జరుగు తుందని, తద్వారా వారు మంచి ఉన్నత విద్యావంతులుగా ఎదుగుతారన్నారు. ఇందుకు ప్రతి తల్లిదండ్రులు తోడ్పాటునందించాలన్నారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు వనం రాంబాబు, మల్లె బోయిన వెంకన్న, పులకరం రమేష్, మండల సైదులు, పోలగోని శేఖర్ తదితరులు చర్చలో పాల్గొంటూ ఈ సంవత్సరం 10వ, తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కరుణాదేవి, మిట్టపల్లి మురళయ్య,లలితాజ్యోతి, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సలీం,లీలావతి,వెంకటకృష్ణ పాల్గొని తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రగతిని వివరించారు.

## రైతు బీమా పాలసీకి దరాఖాస్తులు ఆహ్వానం:ఎఓ పాండు

పెద్దఅడిశర్లపల్లి,జూలై20,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు బీమా పాలసీ సంక్షేమ పథకన్ని భూమి పట్టా ఉన్న రైతులందరూ రైతు బీమా పాలసీకి దరఖాస్తు చేసుకొని రైతులందరు సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి రావుల పాండు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు,2024 జూన్ 28వ తేది లోపు భూమి పట్టా పొందిన రైతులందరూ రైతు బీమా పాలసీకి అర్హులని ఆయన తెలిపారు,18 నుండి 59 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు,వయస్సు ప్రామాణీకం ఆధార్ కార్డును మాత్రమే ఆధారంగా చేసుకొని తీసుకోవడం జరుగుతుంది,కావున ప్రతి ఒక్క రైతు రైతు పట్టాపాస్ పుస్తకం ఆధార్ కార్డ్,నామిని ఆధార్ కార్డ్ లు,తప్పనిసరిగా తీసుకొని ఆగష్టు 04 తేది వరకు రైతు వేదిక కార్యాలయంలోని మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి కలిసి దరఖాస్తు చేసుకోగలరని ఆయన తెలిపారు, రైతుబీమాలో తప్పుల సవరణకు ఈ నెల 30 తేది వరకు అవకాశం కలదు,గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరల చేసుకోవలసిన అవసరం లేద ని ఆయన తెలిపారు,

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నారీశక్తి సామూహిక పారాయణం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంట రజిత భాయి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, ఉప్పల స్వప్న తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



## గురుపౌర్ణమి వేడుకలకు సాయిమందిరాలు ముస్తాబు

నడిగూడెం, జూలై 20, (ప్రభాతవార్త):

నేడు మండలంలోని షిరిడి సాయిబాబా మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. వేదవ్యాసుడు పుట్టిన రోజును గురుపౌర్ణమి వేడుకలుగా జరుపుకుంటారు. నడిగూడెం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం గ్రామాల్లోని శ్రీసాయిబాబా మందిరాల్లో కాగడ హారతి, అభిషేకాలు, అష్టోత్తర పూజలు, నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సాయి సత్యవ్రతాన్ని నిర్వహించనున్నారు. షిరిడి సాయినాథుని శోభాయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చోనున్నారు. గురువులను సన్మానించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొని సాయినాధుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం

కొండమల్లేపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి మండల వైస్ ఎంపీపీగా ఐదు సంవత్సరాల బాధ్యతలు చేపట్టి తన పదవికాలం ముగియడంతో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లును శనివారం తన స్వగ్రామమైన గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటు వంటి సన్మాన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లును గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, అభిమానులు వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల తన పదవి కాలంలో వైస్ ఎంపీపీగా గుమ్మడవెల్లి గ్రామ ప్రజలకు ఎన్నో సేవలందించి గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి సేవలు మర్చిపోలేనివని అన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఎదిగి ప్రజలకు మరింత సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, బకతట్ల వెంకటయ్య, వంగ బలరాం, బొడ్డుపల్లి స్వామి, బొడ్డుపల్లి రామకృష్ణ, అంజయ్య, కొండమీది శంకర్, సైదులు, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ అరుంధతి, గ్రామపంచాయతీ సిబ్బంది బొడ్డుపల్లి కలమ్మ, ఆనంద్, ముత్యాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

-విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

-ఏసీపీ రవి కిరణ్

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు శనివారం రాష్ట్ర న్యాయ సేవ సంఘం ఆదేశాల మేరకు రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ నివారణ చట్టాలు, కళాశాల యాజమాన్యం తీసుకోవాల్సి న చర్యలు, వాటిపై గల క్రిమినల్ చర్యలు, శిక్షలు అంశాలపై ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఏసీపీ రవి కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి, చట్టాలపై అవగాహన కల్పించుకొని భవిష్యత్తులో ఉత్తమ స్థానం పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాధన, ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## తల్లిదండ్రుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు

కొండమల్లేపల్లి, జూలై 20 (ప్రభాతవార్త):



బడికి వచ్చే ట్టటు వంటి విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల పెంపకం చేతుల్లోనే ఆధారపడి ఉంటుందని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసినటు వంటి సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని పైన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో పిల్లలను క్రమశిక్షణతో పెంచుతూ బడికి పంపాలని పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఇంటి వద్ద చదువుతున్నారా లేదా ప్రతి రోజు గమనించాలన్నారు. తమ పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వకుండా టీవీలు, మోటార్ సైకిల్‌కి దూరంగా ఉంచాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ ఉంచి చదివినప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారని పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యతతో కూడినటు వంటి విద్యను బోధిస్తున్నామని రాబోయే పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అధిక మార్కు లు సాధించే దిశగా ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, నిర్మల, డి.బాలాజీ, జానునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రైతు నిమ్మల అనంతరెడ్డి(54) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. శనివారం మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు ప్రకారం తన వ్యవసాయ భాయి వద్దకు శనివారంలో రోజు వెళ్లిన అనంతరెడ్డి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో వెళ్లి చూడగా వ్యవసాయ బాయిఓ పడి అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా ఆయన చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ దర్యాప్తు చేసి కేసు నమోదు అనంతరం శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. భారీ వర్షాలకు శిథిలమైన భవనాలు కృంగకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని అన్నారు. రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, వైర్లను గమనిస్తూ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వాగులు, వంకలు, చెరువుల్లో కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుకోకుండా సంఘటనలు సంభవిస్తే అధికారులు వెంటనే తెలియపరచాలని సుధీర్‌కోరారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, జూలై 20 (ప్రభాతవార్త) :*




ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా అన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఎస్సీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఎస్సీ ఎస్టీ (పీసీఆర్ అండ్ పీవోఏ) యాక్టు 1989కింద జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 14 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జనగామ నియోజకవర్గానికి చెందినవి 10, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించినవి నాలుగు నమోదైనట్లు వివరించారు. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే ఈ కేసుల విషయంలో విచారణను వేగవంతం చేయాలని సంబంధిత విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఈ కేసుల పరిష్కారంలో విధించే పరిహారానికి సంబంధించిన పూర్తి నివేదికను పదిహేను రోజుల్లోసమర్పించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతీనెలా 30న పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, ప్రతీ మూడునెలలకోసారి జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష జరపాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కె.దయానంద రాణి, డీసీఎస్ఓ రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, అన్నిడివిజన్‌ల పోలీసు, విజిలెన్స్ అధికారులు, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా స్వాతి

*జనగామ టౌన్, జూలై 20 (ప్రభాతవార్త) :*



జనగామ టీజీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎస్.స్వాతి శనివారం నూతనంగా బాధ్యతలను చేపట్టారు. జనగామ డిపో మేనేజర్‌గా పనిచేసిన జ్యోత్స్న బదిలీపై వరంగల్-2 డిపోకు వెళ్లగా ఆమె స్థానంలో సికింద్రాబాద్ నుంచి డిపో మేనేజర్‌గా స్వాతి బాధ్యతలను తీసుకున్నారు. ఈసందర్భంగా బాధ్యతలు తీసుకున్న స్వాతి మాట్లాడుతూ జనగామ డిపో అభివృద్ధికి ప్రతీ ఒక్క ఉద్యోగి సహకరించి అంకిత భావంతో పనిచేయాలని ఆమె కోరారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వార కళ్యాణం

*చిల్పూరు, జూలై 20 (ప్రభాతవార్త) :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులార తిలకించి దర్శనం చేసుకున్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు మిడివెల్లి జ్యోతి సంజీవ్, కుమారస్వామి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*బచ్చన్నపేట, జూలై 20 (ప్రభాతవార్త) :*

రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండులక్షల రుణమాఫీ అమలుచేస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కవ్యశ్రీరెడ్డి, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్షరూపాయలు మాత్రమే అమలుచేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్షరూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్షరూపాయల లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికి మాఫీ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బమ్మెరలో అంగన్‌వాడీ బాట కార్యక్రమం

*పాలకుర్తి, జూలై 20 (ప్రభాతవార్త) :*



మండలంలోని బమ్మెర గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా గృహసందర్శన ర్యాలీ చివరి రోజు అక్షరాభాస్యం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమానికి రాపాక సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు 30మంది పిల్లలకు పలకలు అందించారు. 0నుంచి 8సంవత్స రాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వారి ఎదుగుదలకు పౌష్టిక హారం అందించడం జరుగుతుందని అందుకోసం అందరూ అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సత్యనారాయణ తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.మల్లేశ్వరి, జడ్పీహెచ్ఎస్ ప్రధానో పాధ్యాయులు రామ్మోహన్, హెచ్ఎం యుపీఎస్ హెచ్ఎం స్కూల్ టీచర్స్, ఆశలు, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు భిక్షం, తార, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకోసం పోరాడితే అక్రమ అరెస్టులు

బచ్చన్నపేట, జూలై 20 (ప్రభాతవార్త) :నిరుద్యోగుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు అని బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు. నిరుద్యోగుల సమస్యల కోసం ధర్నాచౌక్ దగ్గర మహాధర్నా ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగులను పట్టించుకోని ఈ కాంగ్రెస్‌ప్రభుత్వంను ప్రశ్నించడం కోసం శనివారం ఏర్పాటు చేసిన ధర్నాకు వెళ్లకుండా బీజేవైఎం నాయకులను అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల గణేష్, భాస్కర్, రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ముఖాల్లో ఆనందం

- **అన్నదాతల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ముజమ**
- **జిల్లాలో రూ.149.35కోట్ల రుణమాఫీ**
- **జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, జూలై 20 (ప్రభాతవార్త) :*

రైతన్న ముఖాల్లో ఆనందంవెల్లు విరిస్తున్నది... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చిందంటూ జిల్లా రైతాంగం సంతోషం వ్యక్తంచేస్తున్నది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ రుణమాఫీ పథకాన్ని ప్రారంభించింది. లక్షలోపు రుణమాఫీ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతున్నది. ఈ క్రమంలో లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ అయినట్లు ఫోన్లకు బ్యాంకు మెసేజ్‌లతోపాటు వారి ఖాతాల్లోకి నగదు జమ అవుతున్నట్లు సమాచారం వస్తుండడంతో సంబరపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నదని జిల్లా వాసులు చర్చించుకుంటున్నారు. మొదట మహిళలకు ఫ్రీ బస్సుప్రయాణం, ఆ తరువాతజీరో కరెంటుబిల్లు, ప్రస్తుతం రైతన్నకు రుణమాఫీ పథకం ఇలా ఒక్కొక్కటిగా అమ లు చేస్తున్నదని ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు.

**- జిల్లాలో రూ.149.35కోట్ల రుణమాఫీ..:**

ప్రభుత్వం రుణమాఫీ పథకం ద్వారా ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతన్నలకు ఆర్థిక ఆసరా లభించినట్లవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకాంక్షించారు. ఈసందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల సర్కార్ రుణమాఫీ పథకాన్ని ప్రారంభించగా జిల్లాలో రూ.149.35కోట్ల రుణ మాఫీ అయినట్లు తెలిపారు. వానాకాలం పంట రుణాలకు మరోసారి చేయూత ఇచ్చినట్లు అయినదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అన్నదాతలు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రుణమాఫీ పథకంలో ఏ సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకరావాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో భాగంగా 26,373మంది రైతుకుటుంబాలకు చెందిన రుణఖాతాల్లోకి రూ.149.35కోట్ల రుణమాఫీ సొమ్మును ప్రభుత్వం జమచేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఘనపూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 10,927రైతు కుటుంబాలకు, జనగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 7,373రైతుకుటుంబాలకు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన మూడు మండలాల్లో 8,073రైతుకుటుంబాల ఖాతాల్లోకి రుణమాఫీ నగదు జమ అయినట్లు తెలిపారు. రైతు రుణమాఫీకి పాసుపుస్తకాలు మాత్రమే ముఖ్యమని, రేషన్‌కార్డు కాదని ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందన్నారు. జిల్లాలో రుణమాఫీ సంబరాలు రాష్ట్రంలో అధికంగా రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. అలాంటి రైతు సంక్షేమానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీటం వేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్ని సవాళ్లు ఎదురైనా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను రుణమాఫీతో నిజం చేస్తామని ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్‌రెడ్డి రుణమాఫీని మంజూరు చేశారని పలువురు నాయకులు,కార్యకర్తలు చెబుతున్నారు. ఈనేపథ్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

**- రుణమాఫీ సొమ్ముతో కూతుర్ని పైచదువులు చదివిస్తా..:**
**కునుసోతు రమేష్ (మం:కొడకండ్ల, లక్ష్మక్కపల్లి)**

నాకు 1.37 ఎకరాల పొలం ఉంది. మొత్తం రూ.90వేలు రుణమాఫీ పొందాను, రుణమాఫీ సొమ్ముతో కుమార్తె పై చదువులు చదివిస్తా. ఎన్నికల హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తుండడం సంతోషంగా ఉంది.

**- రుణమాఫీ కోసం చాలా రోజులు ఎదురుచూశాం..:**
**చెన్నూరు శివలింగం (స్టే.ఘన్‌పూర్ -శివునిపల్లి)**

రుణమాఫీకోసం చాలా రోజులు ఎదురుచూశాం. ఎంతో సంతోషంగా ఉంది. నాకు 0.24ఎకరాలు పొలం ఉంది. నాకు రూ.22వేలు రుణమాఫీ అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనిపించుకుంది.

**- కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది..:**
**గుగులోతు బిందు(చిల్పూరు-రాజవరం)**



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకు న్నారు. రుణమాఫీ చేయడం సంతోషంగా ఉంది. మాకు 1.01ఎకరాలు ఉంది. రూ.45,905రుణ మాఫీ పొందాం. చాలా సంతోషంగాఉంది. నమ్మకాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు. సరైన సమయంలో ఈసహాయాన్ని అందించారు.

**-చాలా సంతోషంగా ఉంది..: బొమ్మెన శ్రీనివాస్ (బచ్చన్నపేట)**

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నెరవేర్చడం సంతోషంగా ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం. పంట పెట్టుబడికి సాయం అందడం మహదానంగా ఉంది. నాకు రెండెకరాల పొలం ఉంది. మొత్తం రూ.60వేలు రుణమాఫీ అయ్యింది.




# బాదిత కుటుంబానికి గ్రామస్తుల చేయూత

<ins>*రామన్నపేట, జూలై20 ప్రబాతవార్త*</ins>

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ పరిస్తితిని గమనించిన గ్రామస్తులు చలించి మూకుమ్మడిగా ఆ కుటుంబానికి అండగా ఉండటానికి వారికి తోచిన ఆర్దికసహాయాన్ని అందించారు. సుమారు 400మంది గ్రామస్తులు ఆర్దిక సహాయంలో భాగస్వామ్యం కావడంతో 3,50,000 రూపాయలు పోగయ్యాయి. ఈ మొత్తాన్ని గ్రామపెద్దలు శనివారం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్బంగా మండల పద్మశాలీ సంఘం అద్యక్షులు ఇడెం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి బాదాకరమైన సంఘటనలు ఏ గ్రామంలో జరిగినా పేదరికంతో బాదపడుతున్న ఏ కుటుంబం వీదినపడకుండా ఇలాంటి కార్యక్రమం ద్వారా వారికి భరోసా కల్పించడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెల్లా శ్రీనివాస్, గోశిక చక్రపాణి, పున్న వెంకటేశం, సాయిని శేఖర్, బండ శ్రీనివాస్‌రెడ్డి, ఏళ్ళ మధుసూధన్‌రెడ్డి, రాపోలు రమేష్, రాపోలు స్వామి, కంకల మల్లేశం,



పునకన భద్రాచలం, అప్పం గోయల్, గంజి జగదీష్, పున్న కనకరత్నం, ఏలె కృష్ణ, గంజి వీరయ్య, పున్న వేణు, రాపోలు చెన్నయ్య, రాపోలు రాజశేఖర్, రాపోలు అమరేందర్, గజం నరేష్ పాల్గొన్నారు.

## మూసీ పాదయాత్రను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ

<ins>*కేతేపల్లి, జులై 20, ప్రభాతవార్త:*</ins>

బొప్పారం కాసనగోడు గ్రామాల సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు ఉమ్మడి సమావేశంలో ఈనెల 22వ తేదిన సోమవారం జరుగుతున్నటువంటి మూసీ పాదయాత్రను జయప్రదం చేయాలని పాదయాత్ర కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బొజ్జ చిన్నవెంకులు,పార్టీ జిల్లా కమిటి సభ్యులు చింతపల్లి లూర్ధుమారయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కేతేపల్లి, మరియు గుండబోయిన భాగ్యమ్మ, పార్టీ మండల కమిటి సభ్యులు సుంకరి సత్తయ్య, నీలం సైదులు, చెరుకు రమేష్, యాదయ్య, సోమయ్య, టంగుటూరి వెంకన్న, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



జిహెచ్ఎం అంబటి అంజయ్య

<ins>*కట్టంగూర్, జూలై 20,ప్రభాతవార్త*</ins>

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని కట్టంగూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య పేర్కొన్నారు. శనివారం ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది కొత్తగా పాఠశాలలో చేరిన 6,7,8,9,10 వతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల తల్లిదండ్రుల మొదటి సమావేశాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిహెచ్ఎం అంబటి అంజయ్య మాట్లాడుతూ పాఠశాల పరిధిలోని ఆవాసాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు వచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులందరికీ స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేయాలన్నారు. ఈసమావేశంలో విద్యారు ్థల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్, గఫూర్, పంతంగి విఠల్, అబ్బగోని రాజేందర్, కసిరెడ్డి నర్సింహారెడ్డి, బి.నీరజ, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి : సిపిఎం

**చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజలకు రక్షిత మంచినీటిని అందించేందుకు దివీస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు సరిగ్గా పనిచేయడం లేదని, వాటిని సత్వరం పనిచేసేసేలా చర్యలు తీసుకుని ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహాలు కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దివీస్ యాజమాన్యం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు పనిచేస్తున్నాయిన, కేవలం పట్టణంలోనే పనిచేయడం లేదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ఎర్ర ఊషయ్య, బొడ్డు రాజు, బాతరాజు దశరథ, మల్లేశం తదితరులున్నారు.



## పోలీస్ బెటాలియన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలి : పల్లా

**సంస్థాన్‌నారాయణపురం,జూలై20ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణపురం లోని సర్వే నెం. 255లోని వ్యవసాయ భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటును వెంటనే విరమించుకోవలాని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన సదరు వ్యవసాయ భూములను సందర్శించి పరిశీలించారు. ఏళ్ల సం.రాల నుంచి ఈ భూములను నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటున్న పేదలకు నేడు ప్రభుత్వ నిర్ణయంతో రోడ్డుపాలు అవుతారని, వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, భువనగిరి జిల్లాల సిపిఐ కార్య దర్శులు నెల్లికంటి సత్యం, శ్రీరాములు, కె.శ్రీనివాస్, పి.గాలయ్య, భాస్కర్, దర్శి అంజయ్య, భూలబ్దిదారులు తదితరులున్నారు.





## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సిరిగిరెడ్డి మల్లారెడ్డి

**రామన్నపేట, జూలై20 ప్రభాతవార్త**



రైతు బాంధవుడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డని కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి స్పష్టం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అది కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యమని, ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహూల్‌గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారని తెలిపారు. విడుతల వారిగా లక్ష రూపాయల నుండి 2లక్షల రూపాయల వరకు ఆగస్టులోపు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయనున్నట్లు, గత ప్రభుత్వం మోసపూరిత రుణమాఫీ చేసిన విధంగా కాకుండా పూర్తి రైతు రుణమాపీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయనున్నట్లు ఈ సందర్బంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశంలకు ఆయన కృతజతలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

<ins>*నార్కట్‌పల్లి, జులై 20, ప్రభాతవార్త:*</ins>



నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టిపల్లి నరసింహ ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి తక్షణ సహాయం అందజేశారు. భవిష్యత్తులో నరసింహ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

## వర్షాలవల్ల ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలి

<ins>*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*</ins>

శుక్రవారం రాత్రినుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ బానోతు రాజమహేంద్రనాయక్ ఆదేశించారు. శనివారం ఉదయం డీసీపీ రాజమహేంద్రనాయక్ జనగామ జిల్లాకేంద్రంలోని రంగప్పచెరువు, చీటకోడూరు డ్యాంతోపాటు గానుగుపహాడ్ గ్రామం వద్ద జనగామ-నర్మెట రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టిరోడ్డును సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ సీఐ రఘుపతిరెడ్డికి తగు సూచనలు సలహాలు చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ శుక్రవారం రాత్రినుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు పోలీసులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీపీతోపాటు సీఐ రఘుపతిరెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ జిల్లా న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శనివారం ఆయన హుజూర్‌నగర్ న్యాయ స్థానాన్ని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి కేసులను ఒకే ఒక న్యాయమూర్తి పరిష్కరించడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, దీనివల్ల కక్షిదారులకు కాలయాపన జరగడంతోపాటు సత్వర న్యాయం సాధ్యంకాదన్నారు. ఎన్నో పెండింగ్ కేసులు ఉండటం వల్లనే హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ కోర్టునుమంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నూతన కోర్టు మంజూరైన పెండింగ్ కేసుల భారం తీవ్రంగా ఉండటంతో మరొక అదనపు జూనియర్ సివిల్ కోర్టు మంజూరి కొరకు హైకోర్టుకు ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. ఇప్పటికే మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆగస్ట్ నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు సంబందిత ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా అవసరమైన పూర్తి కాలపు న్యాయమూర్తులను నియమించేందుకు హైకోర్టుకు నివేదిక పంపుతున్నామన్నారు. స్థానిక న్యాయస్థానంలో తాగునీటి సమస్య, సిబ్బంది కొరత ఇతర అవస్థాపన సౌకర్యాల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్స వ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన న్యాయస్థానాల భవన సముదాయం, న్యాయమూర్తుల నివాస గృహ భవన సముదాయాల నిరా ్మణాల కొరకు ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద ఇచ్చిన ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించి వాటి నిర్మాణాల కొరకు అంచనా వ్యయాల నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంచనా నివేదిక రాగానే దానిని హైకోర్టుకు నివేదిస్తామన్నారు. తనకు అప్యాయంగా స్వాగతం పలికి ఘనంగా సత్కరించిన బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆయన కృతజ్ఞత పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రామిరెడ్డి, జక్కుల వీరయ్య, న్యాయవాదులు



కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసుల రవికుమార్, జక్కుల నాగేశ్వరరావు, ఎం.ఎస్.రాఘవరావు, ధూళిపాల శ్రీనివాసరావు, కొట్టు సురేష్, కమతం నాగార్జున, విజికె.మూర్తి, సురేష్ నాయక్, శంకర్‌నాయక్, వెంకటేష్ నాయక్, సైదులు, కృష్ణయ్య, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, మహిళ న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకాదేవి, కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, మంత్రిప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇళ్లు కూల్చి వేశారంటూ

## -మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితుల అందోళన

*మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త*

ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే శిథిల భవనాలంటూ తమ ఇళ్లను కూల్చివేసి, సామాగ్రిని ధ్వంసం చేశారంటూసుందర్‌నగర్ వాసులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట అందోళనకు దిగారు. పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన దండుగల రంగయ్య,తమ్మిశెట్టి శ్రీనివాస్‌లకు చెందిన రెండు ఇళ్లు శిథిలావస్థలో కూలిపోయేందుకు సిద్దంగా ఉన్నాయంటూ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. మున్సిపల్ కమిషనర్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఇల్లుగత పదేళ్ల క్రితమే నిర్మించామని, ఉపాధి కోసం వేరే గ్రామానికి వెళ్లామని తెలిపారు. తాము లేని సమయం చూసి ఎలాంటి సమాచారం, నోటీస్‌ఇవ్వకుండానే తమ నివాసాలను కూల్చివేశారన్నారు. ఇంట్లో ఉన్న సామాగ్రి ధ్వంసం అయిందంటూ అవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌తో కలిసి సంఘటనస్థలానికి చేరుకున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ అధికారులుతొందరపాటు చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. మున్సిపల్ కమిషర్ ఎండి యూసుఫ్ మాట్లాడుతూ తాము ప్రభుత్వ నిబంధల ప్రకారమే శిధిలావస్థలో ఉన్న ఇళ్లను కూల్చివేస్తున్నామన్నారు. వారికి ముందస్తు సమాచారం అందించేందుకు ఇంటి యాజమాని అందుబాటులోలేకపోగా, నిర్మాణాలకు మున్సిపల్ అనుమతి, ఇంటి నెంబర్ లేదన్నారు. ఇళ్లు నిర్మించిన భూమికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొచ్చినట్లయితే పునరావాసం కల్పిస్తామన్నారు.





# నేరేడుచర్లలో ఎడతెరిపి లేని వర్షం

## - అన్నదాతల్లో చిగురిస్తున్న ఆశలు

## - వర్షానికి వెల వెలబోతున్న వీధులు

*నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణం, మండలంలో శుక్ర, శనివారాల్లో ఎడతెరిపి లేకుండా నిరంతరం వర్షం కురుస్తుంది. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం నుండి రెండు రోజులు నిరంతరంగా మొదటిసారిగా వర్షం కురుస్తుంది. మండలంలోని శనివారం 40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గత సంవత్సరం సాగర్ కాలువ నీరు విడుదల కాకపోవడం, వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పూర్తిస్థాయిలో రైతులు సాగు చేయలేకపోయారు. గత రెండు రోజులుగా స్థానికంగా కురుస్తున్న వర్షాలు కృష్ణా పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు వరద రావడంతో అన్నదాతల్లో వానాకాలం పంట సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి. నేరేడుచర్ల పట్టణం, మండలంలో సరైన వర్షాలు కురవక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి సైతం ఇబ ్బందులు పడే పరిస్థితి నెలకొంటుండగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కొంత మేరకు భూగర్భ జలాలు పెంపొందే అవకాశం ఏర్పడింది. రెండు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు వీధుల్లోకి రాలేకపోతున్నారు. దీంతో వ్యాపార వాణిజ్య సంస్థలు వినియోగదారులు లేక వెలవెలబోతున్నాయి. జన జీవన స్రవంతికి ఆటంకం ఏర్పడింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి, ఉద్యోగులు కారా ్యలయాలకు వెళ్లడానికి అసౌకర్యానికి గురయ్యారు.



# నేడు సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

*నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉన్న సాయిబాబా మందిరంలో ఈనెల 21న ఆదివారం అత్యంత వైభవంగా భకి ్త శ్రద్ధలతో గురు పౌర్ణమివేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు శనివారం తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారులు ఉగ్ర దండి శివప్రసాద్‌శర్మ, రవికుమార్‌ల ఆధ్వర్యంలో 21న ఉదయం 6గం.లకు కాకడ హారతి, 6.30గం.లకు పంచామృతాలతో అభిషేకం, అర్చన, మధ్యాహ్నం 12గం.లకు మధ్యాహ్న హారతి, బాబా గురుపూజా కార్యక్రమం అనంతరం సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ శ్రీనివాస్ పావని దంపతులచే మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల పట్టణం, మండలం, పరిసర ప్రాంత గ్రామాల భక్తులు గురు పౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీర్వచనాలు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరన తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. మన జిల్లాలో వర్షపాతం ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ా జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ వే బెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.




# గంజాయి వంటి మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు

...కస్తూరి ఫౌండేషన్

**చండూరు రూరల్,20జూలై,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి పేద విద్యార్థి విద్యను అభ్యసించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ,అందులో భాగంగానే శనివారం గంజాయి,డ్రగ్స్,తదితర మత్తు పదార్థాల నియంత్రణపై కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్టూడెంట్ కెరీర్ అడ్వైజర్ వివేక్ ముత్రోజు తెలిపారు.విద్యార్థులకు చెడు అలవాట్లపట్ల ,మాదక ద్రవ్యాలు వాడటం వల్ల వచ్చే నష్టాలపట్ల అవగాహన కల్పించారు.పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వారికి తగిన సూచనలు,సలహాలు మోటివేషన్ స్పీచ్ ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకు దూరం కాకపోతే చదువే వారి చెంతకు వెళ్లాలని స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేస్తుందని, అందులో భాగంగానే ఈ రోజు మత్తు పదార్థాల నియంత్రణపై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటి అవగాహన సదస్సు పుల్లెంల గ్రామంలో నిర్వహించడం జరిగిందన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి మాట్లాడుతూ గతంలో పాఠశాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా తాము అడిగిన వెంటనే స్పందించి అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్‌కు పాఠశాల తరుపున,గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ అవగాహన సదస్సులో బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, తల్లిదండ్రులు,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

...మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న

**చండూరు,20జూలై,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న కోరారు. శనివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ వెంకన్న పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ పరిస్థితుల్లో అసాధారణ మార్పులకు అడవులశాతం తగ్గిపోవడమే కారణమని,చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ఆర్డీవో సుబ్రమణ్యం, మున్సిపల్ కమీషనర్ వెంకట మణికరన్, మున్సిపల్ మేనేజర్ అరుణ కుమారి,ఇంజనీర్ అరవింద్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూరిబా హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు

**చందంపేట,20జూలై,ప్రభాతవార్త:**



స్థానిక మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా హాస్టల్‌ను చందంపేట ఎంపిడివో లక్ష్మి,తహసీల్దార్ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నది లేనిది తెలుసు కున్నారు. మెనూ ప్రకారం భోజనం,గుడ్లు,అరటిపండ్లు,స్నాక్స్ ఇస్తున్నారని విద్యార్థులు వివరించారు. నోట్‌పుస్తకాలు,బెడ్‌షీట్స్ ఇచ్చారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య విషయంలో రాజీ పడ వద్దని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్‌ఐ నజీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీను,కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ పాల్గొన్నారు.

## బిజెపి మండల సమావేశాన్ని విజయవంతం చేయండి

..శివర్ల రమేష్



**చింతపల్లి ,20జూలై,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం గత ఎన్నికలను ఉద్దేశించి మండల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటువల్లి రవికుమార్ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. మండలంలోని బిజెపి నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పది

...ప్రభుత్వ బడుల బలోపేతానికి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలి

..బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**మునుగోడు,20జూలై,ప్రభాతవార్త:** అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పది,ప్రతి ఒక్కరూ ఒక్కో విద్యార్థిని దత్తత తీసుకుని చదివించడానికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శనివారం మునుగోడు మండలం కోతులారం గ్రామంలో గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులతోపాటు మెరిట్ విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎంఈవో నరసింహతో పాల్గొని పంపిణి చేశారు. నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉద్యోగులు,వ్యాపారవేత్తలు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఒక్కో విద్యార్థిని దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివేవరకు బాధ్యత తీసుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని,ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని ,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు.ఉద్యోగుల సంఘం నాయకులు కందుల రవికుమార్ తేస్, కందుల జగదీష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజి సర్పంచ్ జాజుల పారిజాత,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,మాజి సర్పంచ్ జాజుల వెంకటేష్, గురుజ నరసింహగౌడ్, కిష్టాపురం మాజి ఎంపిటిసి బీమనపల్లి సైదులు,కందుల నరసింహగౌడ్, కందుల జగదీశ్వర్ గౌడ్,ప్రవీణ్,ప్రదీప్, జాల శ్రీనివాస్, బంగారు చంద్రశేఖర్,కమటాల ప్రశాంత్,కందుల రవికుమార్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## మరియా నికేతన్ స్కూల్లో లీడర్ల నియామకం

**చండూరు,20జూలై,ప్రభాతవార్త:** స్థానిక మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం స్కూల్ లీడర్ల నియామకం జరిగింది.విద్యార్థులు ఓటింగ్ పద్ధతిలో ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్, హెల్త్ ,ఎడ్యుకేషన్ తదిత విభాగాల్లో గ్రూప్ లీడర్స్,క్లాస్ ఫస్ట్,సెకండ్ లీడర్లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ బాలశౌరి ముత్తు పాల్గొని లీడర్లుగా ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జిలను అందించి అభినందించారు.లీడర్స్‌తో ప్రమాణ స్వీకారం చేయించి వారి విధి,బాధ్యతలను సక్రమంగా క్రమశిక్షణతో నిర్వహించాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలు కలిగి అన్ని విధాల పోటీ పడుతూ ముందుండాలన్నారు.ఎంపికైన లీడర్స్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ జసింత, సిస్టర్ హస్సిన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫోటో ఎగ్జిబిషన్ ఫోటో ఆవిష్కరణ

**మర్రిగూడ,20జూలై,ప్రభాతవార్త:** ఈ నెల 26,27,28 తేదీలలో తెలంగాణ ఫోటో ,వీడియో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్ హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్‌లో నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు. దీనికి సంబంధించి శనివారం మండల కేంద్రంలో స్థానిక సిఐ నవీన్‌కుమార్ ,ఎస్ఐ రంగారెడ్డిలు పోస్టర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ఫోటో,వీడియోగ్రాఫర్లు రోడ్లపై జాగ్రత్తగా వెళ్లాలని,ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు సుందర్, గౌరవాధ్యక్షులు ముక్కురోజు లక్ష్మయ్య, బండి కిషోర్,ప్రధాన కార్యదర్శి వెంకటంపేట శేఖర్,రవి,నగేష్, రాంబాబు,దిలీప్, బాషు,వినోద్,శ్రీధర్ ,ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.



# సమాజ సేవలో మేధా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### -అర్డీఓ శ్రీనివాస్‌రావు

*మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త*

సమాజానికి సేవ చేయడంలో మేధా ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిలో శనివారం మేధా ఫౌండేషన్, మెగాడిస్టెన్స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీల అధ్వర్యంలో 2వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వృక్ష సంపదను పెంచేందుకు ప్రతి మనిషి ఒక మొక్కను నాటాలన్నారు. చెట్లు నరకడంతో వాతావరణంలో పెనుమార్పులు సంభవించి భవిష్యత్‌తరాల ప్రమాదం జరిగే అవకాశాలున్నాయన్నారు. మొక్కలను పెంచడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. గ్రామంలో పలు చోట్లమొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, మాజీ సర్పంచులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్, మేడ సురేందర్‌రెడ్డి, హెచ్ఎం మంగ్యానాయక్, బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ ధీరావత్



రవినాయక్, సిహెచ్ రవికుమార్, ఫౌండేషన్ సభ్యులు అంజి, వేణు, నాగరాజు, నాగేంద్రబాబు, బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ సమావేశం

### -మండల కార్యదర్శి సయ్యద్

*మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు జరిగిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని సిపిఐ మిర్యాలగూడ కార్యదర్శి మహమ్మద్ సయ్యద్ అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 21న మండల పార్టీ నిర్మాణ సమావేశాన్ని ఉదయం పదిగంటలకు పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తావ న్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లులు హాజరవుతా రన్నారు. ఈ సమావేశంలో



దళిత హక్కుల పోరాట సమితినియోజకవర్గ కన్వీనర్ వల్లపట్ల వెంకన్న, ఎఐటియూసి నాయకురాలు బంటు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

### కరుణాకర్‌రెడ్డి

*మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త*



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని మెరుగైన బోధనలు సాగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎ.కరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బకల్వాడి ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటి సమావేశంలో అయన మాట్లాడుతూ విద్యార్థులను సెల్‌ఫోన్, టీవిలకు దూరంగాఉంచి వారి ప్రవర్తనను నిత్యం గమనించాలన్నారు. లీగల్ లిటరసీక్లబ్ ఇంచార్జి కస్తూర ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తల్లిదండ్రుల కమిటి సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు టీచర్లు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో లీగల్ లిటరసీక్లబ్ ఇంచార్జి కస్తూర ప్రభాకర్, లీగల్ లిటరసీక్లబ్ ఇంచార్జి కస్తూర ప్రభాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వృదా వర్షపు నీటి నిలువల మళ్లింపు

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి

*మిర్యాలగూడ, జూలై 20 ప్రభాతవార్త*



ఉపరితల అవర్తనధోని ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని 25వ వార్డులోని కృష్ణకాలనీ హరివిల్లు అపార్ట్‌మెంట్ కూడలి వెయిన్‌రోడ్డులో పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచింది. అది గమించిన వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అక్కడ ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూలక వేణుగోపాల్‌రెడ్డి సూచన మేరకు కౌన్సిలర్లునిరంజన్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డిల స్వీయ పర్యవేక్షణలో మున్సిపల్ జెసిబిని ఉపయోగించి నిలువ మురుగు నీటిని రోడ్డుకుఇరువైపులా గాతులు కొట్టించి డ్రైనేజీ కాలువలోకి మళ్లించినట్లు తెలిపారు. దీంతో అక్కడ ప్రజలు వర్షపు నీటి నిలువతో పడుతున్న ఇబ్బందులు తొలగించినట్లు అయిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులున్నారు.

# విద్యపై తల్లిదండ్రులకు అవగాహన

*నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామ ప్రాదమిక పాఠశాలలో శనివారం ప్రథం సంస్థ ఆద్వర్యంలో విద్యపై తల్లిదండ్రులకు అవగాహన సదసు ్స నిర్వహించారు. విద్యార్దులు విద్యలో వృద్ధి చెందడానికి తల్లిదండ్రులకు ఉపాద్యాయులకు అవగాహన కల్పించి మండలంలోని 6 గ్రామాల్లో కథల పుస్తకాల కిట్లను ఇవ్వనున్నట్లు సంస్త ప్రతినిదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథం సంస్థ స్టేట ్ హెడ్ రాంబాబు, ప్రోగ్రామ్ హెడ్ సుదాకర్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు జై హింద్, జిల్లా కోఆర్డినేటర్ అనసూయ, మండల కోఆర్డినేటర్ కలమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ క్రిష్టకుమారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

# మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -అనుమతి లేకుండా చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లకూడదు

### -ఎస్ఐ సత్యనారాయణ

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



భారీ వర్షాలకు మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కురుస్తున్న వం ్షపాతం ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో, మున్సిపా లిటీలలో పురాతన ఇళ్లను గుర్తించి ఇల్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. వర్షాల కారణంగా రోడ్లపై ప్రవాహాలు ప్రవహిస్తున్నప్పుడు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. గ్రామపంచాయతీలో అలాగే ప్రజలు గుర్తించేలా ఎర్రజెండాలు, డేంజర్ బోర్డు, ఫ్లెక్సీలను వాగులు, కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను పెట్టాలని, మండలంలోని గ్రామాల ప్రజలకు ఆయన సూచించారు. మండలంలో ఎక్కడైనా పాత పాఠశాలలు, శిధిలమైన భవనాలు గుర్తించి వాటికి తాళం వేయాలని ఆయన ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లు వర్షాల వల్ల పడిపోయినట్ల అయితే వెంటనే తొలగించాలని ఆయన తెలిపారు. గ్రామాలలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరి చేయాలని, అలాగే విద్యుత్ సరఫరా అంతరాయం కలుగకుండా చూసుకోవాలని ఆయయన తెలిపారు. మున్సిపాలిటీ, గ్రామాలలో వీధుల వెంట పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆయన సూచించారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసినట్లయితే అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన ప్రజలకు సూచించారు.

## కల్వర్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామ్యేలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు నిర్మాణంలో భాగంగా వరదనీరు వెళ్ళుటకు నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరగా మోరి నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ఇట్టి నిర్మాణం పూర్తి చేయడం వలన వరద నీరు మోరీ ద్వారా చెరువులోకి వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, లక్ష్మి నరసింహా రెడ్డి, అవిలిమట్లు, బయ్యని రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జూలై 21 వ తేదీ ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు విశేషంగా ప్రత్యేక పూజలతో జరగనున్నాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా వారికి విశేష పంచామృత అభిషేకాలు, అలంకరణలు, అష్టోత్తర పూజలు, తీర్థ పూజ, మంత్రపుష్పం, సద్గురు భావానంద అష్టకం, మహా నైవేద్యం, మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం చిన్నారులకు నోటు పుస్తకాలు పలకల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు పల్లకి సేవ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక పూలమాలలు,



పచ్చని తోరణాలతో అలంకరించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఆలేరు (ప్రభాతవార్త):



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, శనివారం స్థానిక పట్టణ కేంద్రంలో ముందుగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన దుర్గమ్మ దేవాలయం నుండి బాణ సంచులు కాల్చుతూ అంగరంగ వైభవంగా, స్థానిక ప్రకాష్ గార్డెన్ వరకు యువజన నాయకులు పూల శ్రవణ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఫంక్షన్ హాల్లో భారీ కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, రాయపూరం నర్సింహులు, జుకంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మామిడాల భాను, ఐలి కృష్ణ, డైరెక్టర్ కుండే సంపత్, దయ్యాల సంపత్, పల్లె మహేషన, ఎస్.కె.మహమ్మద్, కుత్తటి అంజన్, మహిళా పట్టణ అధ్యక్షులు సీసా మహేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా ప్లాట్లు అమ్ముతున్న లే ఔట్లపై చర్యలు తీసుకోవాలి

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో నిబంధనలు విరుద్ధంగా మున్సిపల్ ఆదాయాన్ని తుంగలోకి తొక్కి విధంగా ప్లాట్లు అమ్ముతున్న లే ఔట్లపై చర్యలు తీసుకోవాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపణి శ్రీనివాస్ రెడ్డి శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కె.గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో గల డిటిసిపి లే అవుట్ వెంచర్ల కాలపరిమితి ముగిసినప్పటికీ, మున్సిపాలిటీకి రావలసిన ఆదాయాన్ని గండి కొందుతున్న వెంచర్లపై కఠిన చర్యలు తీసుకొని పర్మిషన్స్ రద్దు చేయాలని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముదిరాజులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



భువనగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచి ముదిరాజులకు ఇచ్చినటువంటి అభయ హస్తం, బీసీ డి నుండి బీఏ ఏకు మార్పడం, ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, కుంటలు చెరువులపై బెస్తవారితో పాటు సమాన హక్కులు కల్పించాలని భువనగిరి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంట నరసింహా, ఎన్నబోయిన ఆంజనేయులు, పల్లెపాటి బాలయ్య, ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జాంగిర్, ఉడుత భాస్కర్, ఎనబోయిన సత్యనారాయణ, కృష్ణ, పిట్టల బాలరాజు, తుమ్మల పండు, కుక్కదుగు పద్మ, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నకు బయలుదేరిన భువనగిరి బీజేవైఎం జిల్లా నాయకులు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదేవిధంగా 100 రోజులలోనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినప్పటికీ హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా ప్రభుత్వమును మెడలు వంచాడానికి శనివారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో రాష్ట్ర యువమోర్చా తలపెట్టినటువంటి నిరుద్యోగ మహాధర్నకు భువనగిరి మండల కేంద్రం నుండి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు దూసరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మంగు నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి సిద్ధు గౌడ్, నూనె బాలకృష్ణ తదితతరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులుగా మేక సోమిరెడ్డి

రాజాపేట (ప్రభాతవార్త):

యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షులుగా రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన మేక సోమిరెడ్డి నియమితులయ్యారు. శనివారం ఆయన వివరాలు తెలిపారు. రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు చెప్పారు. రెడ్డి కులస్తుల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించనున్నట్లు సోమిరెడ్డి చెప్పారు. తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ రెడ్డి ఇతరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# సూర్యాపేట వార్త

## అమ్మ మాట అంగన్వాడీ బాట

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



మండలంలోని చౌల్లరామారం గ్రామ అంగన్వాడీ 2వ కేంద్రంలో శనివారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమ ర్యాలీ చేపట్టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ.. రెండున్న రెళ్ల చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీకి పంపించి వారి ఆరోగ్యం, విద్య పైన దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కవిత, నిరీక్షణ, ఆయాలు, ఆశలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రగతిలో పేరెంట్స్ పాత్ర కీలకం

తిరుమలగిరి (ప్రభాతవార్త):

పాఠశాల అభివృద్ధి, పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలకు తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకం అని జెడ్పిహెచ్ఎస్ తాటిపాముల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు తండు ప్రభాకర్ అన్నారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ప్రతి నెల నిర్వహించే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా శనివారం పీటీఎం నిర్వహించారు. సమావేశంలో మధ్యాహ్న భోజనం, హాజరు, ప్రగతి, ప్రహరీ క్లబ్‌లు, తదితర అంశాలపై చర్చించి తగు సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సైదమ్మ, ఉపాధ్యాయులు కే.సీత, డాక్టర్ ఎం.లింగయ్య, కే.సంతోష్ కుమార్, ఎన్.బాలకిషన్, ఎన్.వెంకన్న, రాజీవ్, స్వప్న, పేరంట్స్ కుమార్, రేణుక, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -అత్యవసరమైతే 100కు ఫోన్ చేయండి

### -చేపల వేటకు వెళ్లొద్దు-ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

(ప్రభాతవార్త, సూర్యాపేట:



అధిక వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని అన్నారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ, ఫోటోస్ కోసం వెళ్ళవద్దు, ప్రమాదాల బారిన పడొద్దు అన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి



**ఆలేరు ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పెండంగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రూ.8214.57 కోట్లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు శనివారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 80 శాతం మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని అన్నారు. సర్టిఫికెట్ కోసం కాలేజీలోకి వెళ్తే ఫీజులు కట్టమని కళాశాల యజమాన్యాలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సర్టిఫికెట్ లేక పట్నంలో క్యాటరింగ్ బాయ్స్ పని చేసుకుంటూ తల్లిదండ్రులకు మొహం చూపించలేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కావున ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను, వారి భవిష్యత్‌ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల మహేష్, ఎం.ప్రవీణ్, ఎం.మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

## మూసి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలి



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

మూసి కాలుష్యం కారణంగా లక్ష ఎకరాల్లో పంటలు కలుషితం కావడమే గాక ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని మూసి కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయాలు అమలు చేయాలని అఖిలభారత కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో కొండమడుగు నరసింహ, మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మూసీ ప్రక్షాళన కృష్ణ, గోదావరి జలాల సాధనకై జరిగిన చర్చా గోష్టిలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మూసి నీటితో పండించిన పంటను తినడం వల్ల క్యాన్సర్, చర్మ వ్యాధులు, మహిళలకు గర్భకోశ వ్యాధులు, పిల్లలకు అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు గత మూడు దశాబ్దాలుగా మూసి కాలుష్య నివారణ కొరకు బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నప్పటికీ కాలుష్య నివారణ జరగకపోగా కాలుష్యం మరింత పెరుగుతుందని, ప్రభుత్వం స్పందించి మూసీ నది కాలుష్యం తొలగించి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీశైలం, ఎండి.జాంగిర్, బట్టుపల్లి అనురాధ, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, సామాజికవేత్త చెన్నయ్య, బట్టు రామచంద్రయ్య, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, జెల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

రాజ్ భవన్‌లో కేటీఆర్ మాట్లాడిన మాటలపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు గవర్నర్‌ను కలవడానికి సిగ్గుండాలన్నారు. అసలు గవర్నర్ వ్యవస్థపై బీఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్‌ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించారని ఎద్దేవా చేశారు. రాజ్ భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్‌ను అనేకసార్లు అగౌరవ పర్చారని, అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్‌ని ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ రాజ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని, తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కదా అని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని ఖననం చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని మండిపడ్డారు.

## యాదగిరీషుని సేవలో హై కోర్టు న్యాయమూర్తి మౌషిమి భట్టాచార్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం గౌరవ ఉన్నత న్యాయ స్థాన న్యాయ మూర్తి జస్టిస్ మౌషిమి భట్టాచార్య వారు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి దర్శన ఏర్పాట్లు గావించి దర్శనానంతరము కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు స్వామివారి ప్రసాదం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి పరశురాం ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా 2003-2004 సంవత్సరంలో అరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనతో పాటు పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన క్లాస్మేట్స్ మృతి చెందిన తన మిత్రుని కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల సత్యనారాయణ, మర్రి నాగరాజు, పిశాచి మైసూరారెడ్డి, బోల్ ఐలయ్య, మాసంపల్లి తిరుమలేష్, ఎలిమినేటి రామ్, రెబ్బాస్ నరేష్, కొబ్బరి నవీన్, ఆకుల మహేష్, తుమ్మల శేకర్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

## తల్లిదండ్రుల భాగస్వామ్యం కావాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం చాలా అవసరమని యాదాద్రి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈ సమావేశం వల్ల తమ పిల్లలకు ఏ మేరకు విద్య అందుతుందో తెలుసుకొనే అవకాశం ఉంటుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. దత్తాయపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మండలంలోని తుర్కపల్లి, వెంకటాపురం, దత్తాయపల్లి, ఇబ్రహింపురం మొదలైన పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, జె.అరుణ, డి.ప్రేమలత, బి.అనురాధ, వి.లక్ష్మణన, ఆర్పీ వీరేశం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చరవాణి వలన లాభనష్టాలపై అవగాహన సదస్సు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



సహజ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుర్కపల్లి విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, విలువలు చరవాని వలన లాభాలు నష్టాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహజ ఫౌండేషన్ ద్వారా రామచంద్రన్ సహకారంతో 9500 విలువైన పుస్తకాలను బహుకరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శైలజా మాట్లాడుతూ.. పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని, చరవాణి జాగ్రత్తగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్‌రావు, శ్రీనివాసాచారి, బిక్షమయ్య, సతీష్ కుమార్, జ్యోతి, విష్ణు, సుజాత, విశ్వరావు, మాధురి, మధుకర్, హరిత, అంబాజీ, వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యకు జన్మదిన శుభాకాంక్షలు చెపిన రాజాపేట అధ్యక్షులు

**రాజాపేట ప్రభాతవార్త:**

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం రాజాపేట మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాల్లో శనివారం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లు దేవిశెట్టి రమణ, గుగులోతు రజిని మాట్లాడుతూ మండలంలోని చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగనా వ్వడి కేంద్రాల్లో ఉచితంగా అందజేస్తున్న వివిధ పౌష్టికాహారముల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, శ్రీదేవి, లక్ష్మి, శ్రీవిద్య, ప్రియాంక, శ్రీలత, రత న్నకుమారి, వెంకటనర స్నమ్మ, విక్టోరియాతోపాటు అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ సివిల్ కోర్టు ఏజిపిల నియామకం

**- సీనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా నట్టె సత్యనారాయణ**

**- జూనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా సురేష్ నాయక్**

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త





హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా న్యాయవాది నట్టె సత్యనారాయణ, జూనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా సురేష్ నాయక్‌లను నియమిస్తూ శనివారం సూ ర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఏజిపిలుగా నియమించబడిన నట్టె సత్యనారాయణ, సురేష్ నాయక్‌లు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కువ ార్‌రెడ్డికి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సా ముల రామిరెడ్డి, జక్కుల వీరయ్యలకు సీనియర్ న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చెనగాని యాదగిరి, వట్టి కూటి అంజయ్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కేసుల పరిష్కారంలో అన్నివర్గాల సహకారంతో ముందకువెళ్లి పెండింగ్ కేసులను పరిష్కరించడానికి కృషి చేస్తా మని అన్నారు.

# మురికి నీటిని తొలగించి దోమలను నివారించాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం పారిశుద్ధ్య పనులను, శానిటేషన్, ప్లాంటేషన్, క్లోరినేషన్ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామ పుర వీధుల్లో, మురికి కాలువల్లో, ఇండ్లలో, పశువుల కోష్టాల్లో, ఇంటి పరిసరాల్లో గల మురికి నీటిని ప్రతినిత్య ్యం తొలగించి దోమలను పూర్తి స్థాయిలో నివారించాలని కోరారు. డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్య, పలు సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతచాలా ముఖ్యమని అన్నారు. ప్రజలకు త్రాగునీటి సరఫరాలో కలుషితమైన నీరు రాకుండా ఉండేందుకు పైపుల లీకేజీలను గుర్తించిన వెంటనే కొత్త పైపులను వేసిపరిశుభ్రమైన తాగు నీటిని ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో గోపి, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త



అమ్మమాట అంగన్వాడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం నేరేడుచర్ల పట్టణం, మండలంలో అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 2, 5, 6 వార్డుల్లో సోమవారం, కల్లూరు, పులగంబండ తండా, బోడల్‌దిన్న తదితర అంగనా వ్వడి కేంద్రాల్లో సామూహికఅక్షరాభా ్యసాలు నిర్వహించి రెండున్నర సంవత ్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించారు. ఆయా అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కౌన్సిలర్లు తాళ్లూరి సాయిరామ్, రణపంగ నాగయ్య, వార్డు అధికారులు పోలె గోపీనాథ్, గోరుగంటి మధు, పాఠశాలల పధానోపాధ్యాయులు శ్రీధర్, వెంకట నర్సయ్య, అంగన్వాడి టీచర్లు వై.సరిత, ఇంజమూరి ఉపేంద్ర, సంధ్య, గోరి, ఎం.పుష్ప, ఆయాలు ఎన్.పద్మ, నాగమణి, ఏఎన్‌ఎంలు జి.సునీత, మమత,ఆశ వర్కర్లు గురవమ్మ, మాధవి, వై.మంజుల, ఈ.సునీత,యశోద, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించిన డీసీపీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో శనివారం భువనగిరి జోన్‌కు సంబంధించిన అడిషనల్ డీసీపీ, ఏసీపీ, సీఐలు, ఎస్సైలతో భువనగిరి హెడ్ కోటర్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పలు స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులను క్షుణ్ణంగా విచారణ చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, వరుస దొంగతనాలు జరుగుతున్నందున అలర్ట్‌గా ఉండాలని, కేసులను ఛేదించే విషయంలో పలు సూచనలు చేశారు.

## హుజూర్ నగర్ వార్త

## విద్యార్థులంతా మంచి భవిష్యత్ కోసం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త



స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కృషి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నియంత్రణ - విద్యార్థుల పాత్ర అవగాహన సదస్సులో డాక్టర్ ఆంజనేయులు, మంద రవి మాట్లాడుతూ విద్యార్థులంతా మంచి భవిష్యత్ కోసం మాదక ద్రవ్యాలకు, సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా వాటికి దూర ంగా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి వివరించారు. దీనిపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అం దజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాద్యాయులు కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 3 సంవత్సరాలు నిండితే అంగన్వాడి స్కూల్‌లో చేర్పించాలి

**- కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్**

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 21వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో శనివారం అమ్మమాట -అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భా స్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 నెలల వయసు ఉన్న పిల్లలను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి అడ్మిషన్లు చేర్పించడం, ప్రీ స్కూల్ సి లబస్, అంగన్వాడి సెంటర్లలో ప్రీ స్కూల్ కార్యకలాపాలు, టైం టేబుల్, వర్క్‌బుక్ ్స తదితర సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే స్కూల్ కిట్ మెటీరియల్, స్కూల్ రెడీనెస్ యాక్టివిటీస్, డెవలప్‌మెంట్ అసైన్‌మెంట్ కార్డులు తదితర కార్య క్రమాలతోపాటు పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరళ, ఆర్‌పి స్పందన, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

## - ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్

*తిరుమలగిరి (సాగర్), జూలై 20, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఏకే పౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి (సాగర్) మండలం చిల్కాపురం గ్రామంలో పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచానికి గొప్ప మేధా సంపదని అందించగల శక్తి ఉపాధ్యాయ వృత్తికి మాత్రమే ఉందన్నారు. చిల్కాపురం గ్రామ పాఠశాలలో పది సంవత్సరాలకు పైగా సేవలు అందించి పాఠశాల అభివృ.ద్ధికి బాటలు వేసి, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రవీణం కనబర్చేలా తీర్చిదిద్ది, విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో గొప్ప స్థానం సంపాదించి, చిల్కాపురం గ్రామ పేరుని రాష్ట్ర స్థాయిలో నిలిపి జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు సొంతం చేసుకున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత ప్రధానోపాధ్యాయులు



కట్టెబోయిన సైదులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత అకారపు శివప్రసాద్ సేవలు కొనియాడారు. అదేవిధంగా సంవత్సరం క్రితం నుంచి అంకితభావంతో పని చేసిన శిరీష మేడం, మరికొంత మంది ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాబురావునాయక్, మాజీ సర్పంచ్ తుడుం రమణ, ముత్తయ్య, ఎంఈవో తరి రాము, నోడల్ అధికారి శ్రీనివాస్, పల్‌రెడ్డి పౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామాచారి, సీతరాం, రాజేష్, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# అమ్మ మాట-అంగన్వాడీ బాటకు అనుహ్య స్పందన

## -ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాల బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు స్థాయి నుంచి విద్యను పటిష్టం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమానికి ఆనుహ్య స్పందన వస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి అంగన్వాడీ కేంద్రాలలో అడ్మిషన్‌లను పెంపొందించడమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగమోత్కూర్ సెక్టార్ పరిధిలోని మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు, దేవతల బావిగూడెం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో ఈసీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించి అవగాహన సమావేశాలలో సూపర్వైజర్ రజిని పాల్గొని మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించి చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆట పాటలు,



విద్య, సృజనాత్మకత కార్యక్రమాల ద్వారా విద్యా బోధనను అందించడమే కాకుండా బలవ రకమైన పౌష్టికాహారం అందించడం ద్వారా చిన్నారులు శారీరకంగా ఎదుగుతారన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు రెండున్నర ఏళ్ల పూర్తయిన తమ పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రనభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు షభానాబేగం, అంగన్వాడీ టీచర్లు వడ్డే సరిత, చింతమళ్ళ వెంకటమ్మ, పార్వతి, ఏఎన్ఎం ఉమాదేవి, ఆశా వర్కర్ మణెమ్మ, జ్యోతి, రత్నమ్మ, చిన్నారుల తల్లులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో పేరెంట్-టీచర్ మీటింగ్

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో గల తెలంగాణ మోడల్ స్కూల్‌లో శనివారం పేరెంట్, టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే ఈ మీటింగ్‌కు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వాన లేఖలు పంపడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వాహించాలని ఈ పేరెంట్స్ మీటింగ్‌కి అటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహభాగస్వాములు కావాలని తీర్మానించారు. ఈ సమావేశంను టీచర్స్, పేరెంట్స్ ఇద్దరు కలిసి పాఠశాలలో చేయవలసిన పనులు, ఇంటి వద్దన చేయవలసిన పనులు, నిత్యం చేయవలసిన పనులను వారు గుర్తించారు. వాటిలో ప్రాధాన్యత కలవిగా సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరం అందించడం, బడికి సంబంధించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం, విద్యార్థులకు ఇంటి వద్ద గాలి, వెలుతురు ఉండే ఒక శుభ్రమైన మూలను ఏర్పాటు చేయడం, టీవీలో, సెల్ ఫోన్‌ల ప్రభావము విద్యార్థులపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం,



ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా వారిని ప్రోత్సహించాలని వారు సూచించారు. ఒక టైం టేబుల్‌ను ఏర్పాటు చేసుకుని దాని ప్రకారం చదివే పద్ధతిని అలవాటు చేయడంతో పాటు ప్రతిరోజు కొన్ని పేజీలను బిగ్గరగా చదివే అలవాటును అలవర్చడం వంటి నిర్ణయాలను చర్చించడం, వాటిని అమలు చేయాలని వారు తీర్మానం చేయడం జరిగింది. ఎఈ పేరెంట్-టీచర్ మీటింగ్‌లో సంబంధిత క్లాస్ టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మచారి జీవితం శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతిబింబం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

బ్రహ్మచారి జీవితం శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతిబింబమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి కొనియాడారు. ప్రముఖ సినీ గేయరచయిత అభినయ శ్రీనివాస్ తండ్రి బ్రహ్మచారి జ్ఞాపకార్థం శ్రమశక్తి తొలి పురస్కారాన్ని సూర్యాపేటకు చెందిన లక్ష్మీ గణేష్ ఇండస్ట్రీస్ అధినేత మాద శాంతయ్యకి అందజేశారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు, విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు దొంతోజు సతీష్, అభినయ కళా సమితి అధ్యక్షులు గుంటి దేవా, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, సీనియర్ పాత్రికేయులు ఎస్ఎన్ చారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



కోటమర్తి గ్రామానికి చెందిన మందుల వంశీ ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని వెంటనే అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని వంశీ కుటుంబ సభ్యులు శనివారం భువనగిరిలో డీసీపీ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసు నమోదు 25 రోజులు గడుస్తున్న వంశీ ఆత్మహత్యకు కారణమైన ఏ1 నిందితుడిని గుర్తించి అరెస్టు చేయలేదని డీసీపీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చేయాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

*వేములపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వేములపల్లి మండలం బుగ్గ బావిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ దామచర్ల ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, పాటించవలిసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సునీత, ఏఎన్ఎం శైలజ, అంగన్వాడీ టీచర్లు రోజా, పద్మ, తల్లులు భవాని, చంద్రకళ, సౌజన్య, అనిత, లక్ష్మి, శివాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే

*మోత్కూర్ ప్రభాతవార్త:*




మోత్కూర్ మండల పరిధిలో శనివారం పొడిచేడు గ్రామానికి చెందిన సత్తయ్యకి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల పీఎసిఎస్ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు చౌదరి, మాజీ సర్పంచ్ మధు, యాదగిరి, దశరధ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలలో వరద సహాయక చర్యలు పరిశీలన

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొడానికి జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధం...**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**
**-ఛతీష్ గడ్ సరిహద్దు గోదావరి పరివాహన ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీ పర్యటన**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వరద సహాయక క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాలలో పర్యటించడం జరిగిందని -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యటించారు. మహాదేవ పూర్ మండలంలోని పెద్దంపేట వాగు వంతేనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే వాటర్ బోట్ పని తీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధృతిని



పరిశీ లించారు. అక్కడి నుండి ఛతీష్ ఘడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన దమ్మురులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో విస్తృ తంగా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు సమస్యలను తెలుసు కోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు అధికారులకు నేరుగా తెలుసు కోవడంతో పాటు విపత్తుల సమయంలో యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇలాంటి పర్యటనల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు సమస్యలను తెలుసు కోవడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా పరిష్క రించడానికి అవకాశం



కలుగుతుందని ఆయన తెలిపారు. విస్తారంగా కురు స్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలిమెల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికి త్రి పేస్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో 65 లక్షల వ్యయంతో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు నిర్మాణం, కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో అధికారుల నివాసాల నిర్మాణాలకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపాలని రవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ...**

అత్యధిక వర్షపాతం నమోదవుతుందని జిల్లాలో గోదావరి నదితో పాటు ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వాటర్ బోట్ ఉపయోగపడుతుందని రక్షణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. దమ్మూరు లాంటి మారుమూల గ్రామంలో ప్రజలు తమ పిల్లలను ఉత్తమ చదువులు చదివించాలని బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. మంచి విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ గడ్డం రాంమోహన్ రెడ్డి, తహసీల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్, తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య

**-చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్**
**-ప్రతీ మూడవ శనివారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*బచ్చన్నపేట, జూలై 20 ప్రభాతవార్త :*

ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి చిన్నారుల అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనగా చిన్నారులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ పూలమొక్కను నాటి జ్యోతిప్రజ్వలన అనం తరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో అంగన్‌వాడీలోని మూడేళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్‌ను పరిశీలించి సంబంధిత టీచర్లను అభి నందించారు. ఈక్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్‌బ్యాగ్స్, జూపార్కు వంటి ప్రీ ప్రైమరీ విద్యమెటీరియల్‌ను తనిఖీచేశారు. అదేవిధంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి 3నుంచి 5ఏళ్ల వయసు పిల్లలు అంగన్‌వాడీలో ఉండాలన్నారు. వారికి ప్రీప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తయిన అంగన్‌వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. వార వారం కేంద్రానికి వచ్చి తమ పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలన్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో శుచిరుచికరమైన



ఆహారాన్ని తీసుకుని తల్లిబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. అనంతరం మండలంలోని టీజీ మోడల్‌స్కూల్‌ను సందర్శించి అక్కడ నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనంకింద విద్యార్థులకుఅ ందించే ఆహారాన్ని పర్యవేక్షించి నాణ్యమైన సరుకులతో నిత్యం పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు మెనూప్రకారం మంచి భోజనం అందించాలని సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అకాడమిక్‌కు సంబంధించి మార్కులను, మధ్యాహ్న భోజనం తయారీ పరిశీ లించాలన్నారు. ప్రతీనెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్ -టీచర్ సమావేశంలో పాఠశాల సమస్యలు ఏమైనా ఉంటే చర్చించి వాటిపై చరనయలు తీసుకోవాలని వివరించారు. అలాగే పేరెంట్-టీచర్ సమావేశంలో చర్చించే సమస్యలను పరిష్కరించి వాటికి సంబంధించిన రిజిస్టర్లను నిర్వ హించి వాటిలో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయంతి, డీఈవో కె.రాము, జీసీడీఓ గౌసియాబేగం, సీడీపీవోరమాదేవి, తహసీల్దార్ విశాలాక్షీ, నోడల్ అధికారి వెంకట్‌రెడినడ, డీటీ ఫణికిశోర్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ కవిత, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాలతో ఆర్ధికంగా ఎదగాలి

**టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

*ఐనవోలు,ప్రభాతవార్త*

వ్యవసాయ పెట్టుబడి కోసం తీసుకున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోని రైతులు ఆర్ధికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకంలో భాగంగా నందనం సొసైటీ పరిధిలో గల పలు గ్రామాలకు చెందిన రైతులు తీసుకున్న పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది.



శనివారం మండల కేంద్రంలో గల డిసిసి బ్యాంకులో మళ్లీ తిరిగి సదరు 41మంది రైతులకు రూ.25లక్షల 86వేల కొత్త పంట రుణా లను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డారు. కార్య క్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి,బిర్రు పద్మ కుమార స్వామి, ఏలేంద్ర, కుమార్, సంపత్‌రావు,డిసిసిబి మేనేజర్ శ్రవణ్,బ్యాంకు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**మండల సమాఖ్య బోర్డు ఏర్పాటు**

*వెంకటాపూర్, జూలై 20, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా వెంకటాపూర్ వెన్నెల మండల సమాఖ్య బోర్డును అధికారులు స్పందించి వెంటనే ఏర్పాటు చేశారు. కనిపించినా నిర్లక్ష్యం పేరున వార్త దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన సంబంధిత వెన్నెల మండల సమాఖ్య అధికారులు తిరిగి బోర్డును ఏర్పాటు చేశారు.

## వర్షంతో జనజీవనం అతలాకుతలం

*పరకాల- ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా వాతావరణంలో పూర్తిగా మార్పులు చోటు చేసుకోవడంతో పాటు శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పరకాల ప్రాంతంలో జన జీవనం అతలాకుతలమైంది. శుక్రవారం రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మధ్య మధ్యన విరామమిస్తూ వర్షం కురిసింది. అయితే శుక్రవారం రాత్రి నుంచి కురిసిన వర్షం శనివారం నాడు కూడా కొనసాగుతుంది. శుక్రవారం రాత్రి కొంత భారీగానే వర్షం కురిసినప్పటికీ శనివారం రోజంతా ముసురు ఉండటంతో ౹జలు ఎక్కువ శాతం ఇళ్లకే పరిమితమైనారు. శుక్రవారం ఉదయం నుంచే వాతావరణం చల్లగా మారడం మొదలైన వర్షం శనివారం సాయంత్రం కూడా కొనసాగుతుండటంతో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. వర్షానికి, చలికి తట్టుకునే ఏర్పాట్లు చేసుకున్నారు. మరి ముఖ్యంగా పురాతన పెంకుటిండ్లు ప్రమాదరక స్థితికి చేరుకున్నాయి.

## యువత చెడు వ్యవసనాలకు బానిస కావొద్దు

*ములుగు క్రైమ్, జూలై 20, ప్రభాతవార్త :*

ప్రభుత్వ నిషేదిత గంజాయి తాగుతున్నారనే సమాచారంతో ఉన్నత



అధికారుల ఆదేశాల మేరకే తేదీ 19.07.2024న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుపట్ల గ్రామ శివారులో పొలాలవైపు వెళ్ళే దారిలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజాయి త్రాగుతున్నారనే సమాచారంతో పేరూర్ ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తన సిబ్బందితో ఆటు అక్కడికి వెళ్లారు. ఎనిమిది మంది వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించారు. వారు పోలీసులను చూసి పారిపోవు ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొనివారి తెలిపారు. జ్వ గణేష్, మారబోయిన శివరామకృష్ణ,దాట్ల శ్రావణ్ కుమార్‌తో పాటు మరొక ఐదుగురు ఉన్నారని తెలిపారు. వారిని తనికి చేయగా వారి వద్ద 168 గ్రాముల నిషేదిత గంజాయి దొరికింది. ఈ ఎనిమిది మందికి గంజాయి త్రాగే అలవాటు ఉందని, ఈ అలవాటు ద్వారా అందరూ స్నేహితులు అయ్యారని తెలపినారు. వీరిపై కేసు నమోదు చేసి వెంకటాపురం సిఐ బండారి కుమార్ విచారణ చేస్తున్నారు. పట్టుబడిన నిందితుల నుండి 168 గ్రాముల గంజాయి, స్మార్ట్ మొబైల్ ఫోన్లు 7, కీప్యాడ్ మొబైల్ ఫోన్1 స్వాధీనం చేసుకున్నారు. యువత చెడువ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ బండారి కుమార్ తెలిపారు. అదేవిధంగా గంజాయి గురించి సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడునని తెలిపారు.

# కాంగ్రెస్ హామీల జాప్యంపై, బిఆర్ఎస్ అవినీతిపై ఉద్యమం

## - బిజెపి నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీలతారెడ్డి



*నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల జాప్యంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిపై ఉద్యమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బిజెపి నాయకురాలు, హుజూర్‌నగర్ అసెంబ్లీఇంచార్జ్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలో నిర్వహించిన భారతీయ జనతాపార్టీ నేరేడుచర్ల పట్టణ, మండల పాలకీడు మండల స్థాయి కార్యవర్గసమావేశంలో ఆమె ముఖ్య అతిది గాపాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రేషన్ కార్డులు, ఆయుషా ్మన్ బారత్, ఫీజురియంబర్స్ మెంట్, రుణమాఫీ, రైతు భరోసా, క్షీణించిన శాంతి భద్రతలు, గ్రామపంచాయితీలకు గ్రహణం, ధరణి ప్రక్షాళన, పునాది పడని ఇందిరమ్మ ఇల్లు తదితర హామీల జాప్యంపై, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి, ఫోన్ ట్యాపింగ్ అక్రమాలు, విద్యుత్ కొనుగోలు అవినీతి, దాన్యం కుంభకోణం, గొర్రెల పంపిణీ స్కాం తదితర అంశాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఇటీవల జరిగి పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్తానాలకు 8 స్థానాల్లో బిజెపి విజయం సాధించడం పట్ల ప్రజలకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మండల అద్యక్షులు పార్తనబోయిన విజయ్‌కుమార్, గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, చింతలచెరువు సతీష్, అంబటి నాగేశ్వరరావు, కొంపెల్లి నారాయణరెడ్డి, ఆకుల జగతయ్య, నరీనాయక్, లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌నాయక్, కిషోర్, నాగిరెడ్డి, నాగయ్య, శంకర్ తదితరులు పాల్గొనా ్నరు.

# జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ పరిపాలనాధికారి అబ్దుల్ మన్నన్ సస్పెండ్ చేసిన కలెక్టర్

*నల్లగొండ అర్బన్, జులై 20, ప్రభాత వార్త :*

ఏలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు సైతం పెట్టకుండా 3 రోజుల నుండి విధులకు గైర్హాజరవుతున్నందుకుగాను జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పరిపాల అధికారిగా పనిచేస్తున్న అబ్దుల్ మన్నన్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, రైతు రుణమాఫీకి సంబంధించి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగాన్ని తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ పరిశీలన సందర్భంగా కార్యాలయ పరిపాలనాధికారి అబ్దుల్ మన్నన్ గడచిన మూడు రోజులుగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించి జిల్లా కలెక్టర్ వివరాలను అడగగా, ఎలాంటి సెలవు దరఖాస్తు చేసుకోలేదని, అలాగే సమాచారం సైతం ఇవ్వలేదని కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు తెలుపగా దీనిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే అబ్దుల్ మన్నన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పనివేళల్లో కార్యాలయంలో ఉండకపోయినా, ఎలాంటి సమాచారం లేకుండా ముందస్తు అనుమతి లేకుండా విదులకు గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ శాఖ ఉద్యోగులనైనా వదిలిపెట్టేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగు లందరూ సమయపాలన పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దని కోరారు. రైతు రుణమాఫీకి సంబంధించి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులను రిజిస్టర్‌లో పరిశీలించారు. రుణమాఫీ డబ్బులు జమకాలేదని కార్యాలయానికి వచ్చే రైతులకు పూర్తిస్థాయిలో సమస్యపరిష్కారం



అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇందుకుగాను రెండు ఫోన్ నెంబర్లు తక్షణమే ఏర్పాటు చేయాలని వాటి నమోదు చేసేందుకు మాట్లాడేందుకు ఇద్దరు చొప్పున నలుగురు ఉద్యోగులను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రైతులకు వెంటనే వివరాలు తెలియజేసేందుకు కంప్యూటర్, ల్యాప్టాప్‌లో లాగిన్ అయి వారి సమస్యను పరిష్కరించేందుకు రుణమాఫీ డబ్బులు ఎందుకు జమ కాలేదో తెలిపేందుకు వెంటనే రెండు కంప్యూటర్లు, ఇద్దరు ఆపరేటర్లను ఏర్పాటు చేయ ాలన్నారు. వారికి సహాయ ^కులుగా ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా వ్య వసాయ అధికారి శ్రవణ్‌ను ఫోన్లో ఆదే శించారు. రుణమాఫీకి సంబ ంధించి కార్యాలయంలో పెద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ సవ ఎస్యలపై జిల్లా కార్యాలయానికి వచ్చే రైతుకు సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆయా బ్యాంకులలో సంప్రదించాలని సమాధానాలు చెప్పవద్దని అక్కడికక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనకు రుణమాఫీ డబ్బులు 96,500 జమకాలేదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కార్యాలయానికి వచ్చిన చింతమల్ల సందీప్ కుమార్‌తో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆ రైతుకు సంబంధించిన బ్యాంకు మేనేజర్, వ్యవసాయ అధికారితో మాట్లాడి లాగిన్‌లో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని పక్కనే ఉన్న వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్ బాబును ఆదేశించారు. రుణమాఫీకి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే గతంలోనే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా మండల, డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు విభాగాలలో సైతం అక్కడికక్కడే రైతులు కనుక్కోవాలని, అంతేకాక సంబంధిత బ్యాంక్ అధికారులతో గానీ, వ్యవసాయ శాఖ అధికా రులతో సంప్రదించి వారి రుణ మాఫీకి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్క రించుకోవాలని, మధ్యవర్తులను నమ్మవద్దని ముఖ్యంగా రుణమాఫీకి సంబంధించి డబ్బులు జమచేసే విషయంలో సైబర్ నేరగాళ్లు ఫోన్ల ద్వారా అడిగే వివరాలకు స్పందించవద్దని, ప్రత్యేకంగా ఓటిపి, ఆధార్ నంబర్ వంటివి చెప్పవద్దని అయన పునరుద్ఘాటించారు.

# అంగన్వాడిలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలు 5, 7, 10 సెంటర్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడి బాటకార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ, 16వ వార్డు కౌన్సిలర్ కారింగుల విజయలు పాల్గొని మాట్లాడుతూ 3 సంవత్సరాల పిల్లలను అంగనా ్వడి స్కూల్‌లో చేర్పించాలన్నారు. ఫ్రీ స్కూల్ సిలబస్, టైం టేబుల్, వర్క్‌బుక్స్ తదితర సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ్ల ఆకుల రజిని,ఇట్టిమళ్ల రేణుక, మీసాల నాగమణి, ఆయాలు ఉమ, జీవమ్మ, భారతమ్మ, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రారాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

## ఎమ్మెల్యే బాలు నాయక్

*చందంపేట,20జులై,ప్రభాతవార్త:*

.రైతులను రారాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చారిత్రాత్మక విజయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.చందంపేట ,నేరుడుగొమ్ము మండల కేంద్రంలో శనివారం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రైతురుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా మార్చి రైతులను రారాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రైతు సంక్షేమ సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు.రాజకీయ ప్రయోజనాలకోసం అడ్డగోలు మాటలు చెప్పే అలవాటు గాంధీ కుటుంబానికి లేదని , కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలా శాసనంలాంటిదని అన్నారు.డాక్టర మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగాఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ తరువాత మళ్లి ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాపీ పథకం అన్నారు.ఆరు గ్యారెంటీల అమలు,నేటి రుణమాఫీ విషయంలో ప్రభుత్వం నిబద్ధతను చాటుకుందన్నారు.రూ. లక్షలోపు అప్పులున్న రైతులు నేటితో రుణ విముక్తులయ్యారని,జులై చివరిలోగా రూ.1.5 లక్షల రుణాలున్నవారు,ఆ తరువాత రూ.2 లక్షల రుణాలు ఉన్న వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని,ఆగష్టు నెల పూర్తి కాకముందే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని సిఎం చెప్పారన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత 8 నెలల్లోనే ప్రజలకు రూ.29వేల కోట్ల విలువైన సంక్షేమాన్ని అందించామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిద అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ,మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

## సి. నారాయణరెడ్డి

*కేతేపల్లి, జులై 20, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టును నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అకస్మికంగా సందర్శించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయన మూసీ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు పరిస్థితి వరద నీటి ఇన్‌ఫ్లో తదితర వివరాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టు రిజర్వాయర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ప్రాజెక్టు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డిఈఈ చంద్రశేఖర్, ఏఈ ఉదయ్‌కుమార్, సూర్యాపేట తహశీల్దార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో రుణమాఫీకి సంబంధించి ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 20:*

రుణమాఫీకి సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన వివిధ అంశాలపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఫిర్యాదుల విభాగాలను అన్ని బ్యాంకులలో సైతం ఏర్పాటు చేయాలని, బ్యాంకర్లు, వ్యవసాయ అధికార ులు దీనిపై ప్రత్యేక దృష్టి



కేంద్రీకరించి రుణాలను మాఫీ, జమ చేయడం లేదా కారణాలను తెలియజేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపాధి హామీ కింద చేపట్టనున్న ఉద్యాన మొక్కల పెంపకం తదితరాంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

